


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 338 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గంజాయితో బిగ్‌బాస్ ఫేం షణ్ముఖ్ జల్సా



మణికొండ, ఫిబ్రవరి 22: బిగ్‌బాస్ ఫేం, యూట్యూబర్ షణ్ముఖ్ గంజాయి తాగుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. ప్రేమించి, మోసం చేసిన కేసులో అత డి సోదరుడు సంపత్ వినయ్‌పై బాధితురాలు

## గద్దెపై కొలువుదీరిన సమ్మక్క తల్లి





- -చిలుకలగుట్ట నుంచి గద్దెల దాకా ఎదురేగిన భక్తజనం
- -దారి పొడవునా పసుపు, కుంకుమలతో ముగ్గులు
- -పోలీసుల తుపాకీ వందనంతో సమ్మక్కకు స్వాగతం
- -మేడారం గద్దెలపై ఆసీనులైన నలుగురు వన దేవతలు
- -ఎదురెల్లి స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి, అధికార యంత్రాంగం
- -యాట బలులు, ఎదురుకోళ్లు, ఒడి బియ్యం మొకులు
- -ఆదివాసీల నృత్యాలు, శివసత్తుల పూనకాలు

**ములుగు, ఫిబ్రవరి 22(అక్షరం న్యూస్):**

మేడారం వనాలు గురువారం సమ్మక నామస్మరణతో మార్మోగాయి. అడవి అంతా భక్తజన సందోహంతో నిండిపోయింది. ఆదివాసీ జాతరలో అతి ముఖ్యమైన కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. లక్షలాది భక్తుల పారవశ్యం, గిరిజన యువతుల నృత్యాలు, కోయదొరల డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, హిజ్రాల మొకులు, అధికారిక లాంఛనాలతో జిల్లా ఎస్పీ శబరీష్, పోలీసు ఉన్నతాధికారులు తుపాకీతో సమర్పించిన గౌరవ వందనం మధ్య రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్కతోపాటు జిల్లా కలెక్టర్ సమ్మక్కకు సాదర స్వాగతం పలికారు.భారీ పోలీసు బందోబస్తు నడుమ ఆదివాసీ వడ్డెలు (పూజారులు) వనదేవత సమ్మకను మేడారం గద్దెలపైకి తోడ్కొనివచ్చారు. సమ్మక చిలుకలగుట్ట నుంచి మేడారం గద్దెలపైకి చేరుకునే ఈ పతాక ఘట్టాన్ని చూసేందుకు లక్షలాది భక్తులు తరలివచ్చారు. 'సమ్మక్కో.. సారక్కో.. నమో సమ్మక.. జై సమ్మక..' అంటూ మొకు లు సమర్పించారు. సమ్మక ఉండే చిలుకలగుట్ట జనంతో కిటకిటలాడింది. అకడినుంచి మేడా రం వరకు కిలోమీటరున్నర దారి ఇరువైపులా భక్తజనంతో నిండిపోయింది. చిలుకలగుట్ట నుంచి మేడారానికి సమ్మకను తీసుకొచ్చే గిరిజన జాతర ప్రధాన ఘట్టం గురువారం సాయం త్రం 7:11 గంటల నుంచి రాత్రి 9:22 గంటల వరకు ఉద్విగ్న క్షణాల నడుమ కొనసాగింది.

**ఎదురేగిన భక్తులు**

వన దేవత సమ్మకను మేడారం గద్దెలపైకి తీసుకొచ్చే కార్యక్రమం గురువారం ఉదయమే మొదలైంది. వడ్డెలు ఉదయం మేడారం సమీపంలోని చిలుకలగుట్ట అడవిలోకి వెళ్లి వనం (వెదురు కర్రలు) తెచ్చి గద్దెలపై ప్రత్యేక పూజలు చేశారు. సమీపంలోని సమ్మక పూజా మందిరం నుంచి అడేరాలు (కొత్త కుండలు)ను తెచ్చి గద్దెలపైకి చేర్చారు. అనంతరం కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మకను గద్దెపైకి తెచ్చేందుకు వడ్డెల బృందం సాయంత్రం 4 గంటలకు

## 500 చెల్లిస్తే గ్యాస్ సిలిండర్

- -పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయండి
- -27 లేదా 29వ తేదీన మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం
- -అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచన
- -విధి విధానాలపై ఉన్నతస్థాయి సమీక్ష



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్)**: లబ్ధిదారు గ్యాస్ ఏజెన్సీకి కేవలం రూ.500 చెల్లిస్తే ఆయా ఏజెన్సీలు వారికి సిలిండర్ పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకోసం గ్యాస్ ఏజెన్సీలతో చర్చలు జరపాలని, ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంట వెంటనే వారికి చెల్లించేందుకు ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ప్రజాపాలన

మిగతా 2లో..



## సింగరేణిలో 272 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




• 2లో

కొత్తగూడెం , ఫిబ్రవరి 22 ( ప్రజా ప్రతిభ): సింగరేణివ్యాప్తంగా తొలివిడతగా ఖాళీగా ఉన్న 272 పోస్టులను భర్తీ చేస్తామని సింగరేణి సీఎండీ బలరాం గురువారం రాత్రి ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ (మైనింగ్) ఈ2 ట్రేడ్ 139 పోస్టులు, మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎఫ్ అండ్ ఏ), ఈ2 గ్రేడ్ 22 పోస్టులు, మేనేజ్‌మెంట్ ట్రైనీ (పర్సనల్) ఈ2 గ్రేడ్ 22 పోస్టులు, మేనేజ మెంట్ ట్రైనీ (ఐఈ) ఈ2 గ్రేడ్ 10 పోస్టులు, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఈ1 గ్రేడ్ పది పోస్టులు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.

## ఇంటర్నేషనల్ బడులకు దీటుగా రెసిడెన్షియల్ స్కూళ్లు

- -రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలల భవనాలు..
- -రూ.2,500 కోట్ల వ్యయంతో నిర్మాణం
- -విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



• 2లో

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్)**

ఇంటర్నేషనల్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణాలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ మేరకు గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణాలపై ఆయన విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు.ఇందిరమ్మ రాజ్యంలో పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు

## నన్ను దూషించడం తప్ప కాంగ్రెస్‌కు ఎజెండా లేదు



కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ ఫైర్

**ఢిల్లీ, ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్)**

తన కులం గురించి కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ గురువారం తీవ్రంగా స్పందించారు. ఆ ప్రతిపక్ష పార్టీకి తనపై విమర్శలు చేయడం తప్ప మరో ఎజెండా లేదని చురకలంటించారు. అయితే.. ఈ వైఖరే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకు 400 కంటే ఎక్కువ సీట్లు గెలవాలనే సంకల్పాన్ని బలపరుస్తుందని అన్నారు. "కాంగ్రెస్ వ్యక్తులు మోదీ కులాన్ని ఎలా దుర్భాషలాడారో మీరు చూశారు. కానీ.. కాంగ్రెస్ ఎంత ఎక్కువ దూషిస్తే, 400 లోక్‌సభ స్థానాలు దాటాలన్న మా సంకల్పం మరింత బలంగా మారుతుందన్న విషయాన్ని వాళ్లు మర్చిపోయారు" అని ఆయన అన్నారు. దక్షిణ గుజరాత్‌లోని నవ్‌సారిలో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో భాగంగా.. మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో..



## ఉద్యోగాలు అడిగితే పోలీస్ స్టేషన్ కు పంపుతారా

దగా డిఎస్సీ కాదు మెగా డీఎస్సీ అమలు చేయాలి

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

## గొర్రెల స్కాంలో నలుగురి అరెస్టు

2.10 కోట్ల అక్రమాలున్నట్టు తేల్చిన ఏసీబీ

14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు



• 2లో

## కానిస్టేబుళ్ల శిక్షణకు 30 శాతం అభ్యర్థులు డుమ్మా..!



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్)**

తెలంగాణ కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికై-న వారికి పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ ప్రారంభమైంది.

• 2లో

# గద్దెపై కొలువుదీరిన సమ్మక్క తల్లి

చిలుకలగుట్టపైకి బయల్దేరారు.

అప్పటికే చిలుకలగుట్ట ప్రాంతం మొత్తం భక్తులతో నిండిపోయింది. దారి పొడవునా పసుపు, కుంకుమల ముగ్గులు వేసి సమ్మక రాక కోసం భక్తులంతా కన్నార్పకుండా చిలుకలగుట్టపైకి చూస్తుండి పోయారు. కుంకుమ భరిణె రూపంలో ఉన్న అడవి తల్లిని చేతపట్టుకున్న మరుక్షణమే సమ్మక ప్రధాన పూజారి కొకెర క్రిష్ణయ్య తన్మయత్వంతో ఒక ఉదుటున చిలుకలగుట్ట దిగారు. మిగిలిన వడ్డెలు క్రిష్ణయ్యను తోడొని వచ్చారు.
సమ్మక రాకకు సూచనగా ఆ దేవతను ఆహ్వానిస్తూ ప్రభుత్వం తరపున అధికారిక లాంఛనాల ప్రకారం ఎస్పీ పీ శబరీష్ ఏకే–47 తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సైతం ఏకే–47 తుపాకీ ట్రిగ్గర్‌ను నొకారు. సమ్మక రాకను సూచించే ఈ శబ్ధంతో ఒకసారిగా చిలుకలగుట్ట ప్రాంతం భక్తిభావంతో ఉప్పొంగిపోయింది. సమ్మక నామస్మరణతో చిలుకలగుట్ట ప్రాంతం మార్మోగింది.

ఆదివాసీ యువకుల రక్షణ వలయం, పోలీసు బలగాల నడుమ వడ్డెల బృందం సమ్మక రూపంతో మేడారం వైపు బయల్దేరారు. వంద మీటర్లు దాటగానే ఒకసారి, చిలుకలగుట్ట దాటే సమయంలో మరోసారి ములుగు ఎస్పీ తుపాకీ కాల్పులు జరిపి సమ్మకను ఆహ్వానించారు. అకడినుంచి భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆదివాసీ పూజారుల బృందం సమ్మకను మేడారం గద్దెలపైకి తరలించడం మొదలుపెట్టారు.

సమ్మకకు ఎదురుగా కోళ్లను, గొర్రెలను బలి ఇచ్చి మొకులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలతో శివాలూగారు. మొకుల కోసం తెచ్చుకున్న ఒడి బియ్యాన్ని దారిలో సమ్మక రూపంపై వెదజల్లారు. కొందరు భక్తులు ఆ బియ్యాన్ని ఏరుకుని దాచుకున్నారు. సమ్మకను తోడ్కొని వస్తున్న బృందం అకడినుంచి చెలపెయ్య గుడికి చేరుకోగా. వనదేవతకు అక్కడి పూజారులు ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం మేడారం గద్దెలకు బయలుదేరారు. మేడారం గద్దెల ముఖద్వారం వద్ద ఆ ఊరి ఆడబిడ్డలు సమ్మకను తీసుకొస్తున్న పూజారుల కాళ్లు కడిగి స్వాగతం పలికారు. అకడికి చేరుకున్న భక్తులు ఆ అపురూప క్షణాలను చూసి మైమరిచిపోయారు. ఈ ఉద్విగ్న సమయంలో పూజారులు సమ్మకను గద్దెలపైకి చేర్చారు.

30 లక్షల మంది రాక
సమ్మక గద్దెలపైకి వచ్చే సమయంలో ఆవరణలో విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. సమ్మక గద్దెలపైకి చేరిన తర్వాత కరెంట్ సరఫరా కొనసాగించారు. మొదట మేడారంవాసులు, జిల్లా అధికారులు మొకులు చెల్లించుకున్నారు. నలుగురు వన దేవతలు.. సమ్మక, సారలమ్మ, గోవిందరాజులు, పగిడిద్దరాజు గద్దెలపైకి చేరడంతో మొకులు సమర్పించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. సమ్మక గద్దెలపైకి చేరే రోజు కావడంతో గురువారం ఒకరోజే 30 లక్షల మంది మేడారానికి తరలివచ్చారు.

సమ్మక్క గిరిజన యూనివర్సిటీకి 900 కోట్లు విడుదల

ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు
%వీవఝతీఝఎ4

%సమ్మక్క–సారక్క కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.900 కోట్లు విడుదల చేసిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులను ప్రారంభిస్తామని, జాకారం యూత్ వైటీసీలో తాత్కాలికంగా తరగలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. గురువారం ఆయన రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి మేడారం మహాజాతరకు హాజరై సమ్మక్క–సారలమ్మను దర్శించుకున్నారు.

సమ్మక్క–సారలమ్మ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకలు

సమ్మక్క–సారలమ్మ భక్తులకు కేసీఆర్ శుభాకాంక్షలు
తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి చారిత్రక ప్రతీకలుగా, ఇలవేల్పులుగా సబ్బండ వర్గాల పూజలందుకుంటున్న మేడారం సమ్మక–సారలమ్మ మహాజాతర సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రెండేండ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద అడవిబిడ్డల జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో కొనసాగిన ఆత్మగౌరవ పోరాటంలో, సమ్మక–సారలమ్మ అందించిన స్ఫూర్తి ఇమిడి ఉన్నదని గుర్తుచేశారు.

ఒకనాడు కల్లోలిత ప్రాంతంగా నాటి సమైక్యపాలకుల ఏలుబడిలో అలజడులకు గురైన గోదావరీలోయ పరీవాహక ప్రాంతం నేడు సాగునీటి జీవజలంతో సస్యశ్యామలమై ప్రజల జీవితాల్లో సాంత్వన నింపిందని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా దేశ, విదేశాల నుంచి తల్లుల దర్శనార్థం కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా చూడాలని వనదేవతలను ప్రార్థించారు.

# గంజాయితో బిగ్‌బాస్ ఫేం షణ్ముఖ్ జల్సా

నా ర్సింగి పోలీసులను ఆశ్రయించటంతో నాటకీయంగా షణ్ముఖ్ కూడా గంజాయితో దొరికిపోయాడు. వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నానికి చెందిన యువతిని సంపత్ వినయ్ ప్రేమించి, పెండ్లి చేసుకుంటానని లైంగికంగా వాడుకొని, తీరా వేరే అమ్మాయిని పెండ్లి చేసుకున్నాడని బాధితురాలు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మణికొండ పరిధిలోని పుప్పాలగూడ ప్రెస్టేజ్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో షణ్ముఖ్, అతని సోదరుడు సంపత్ వినయ్ ఉంటున్నారని వెల్లడించింది. విచారణలో భాగంగా పోలీసులు సంపత్ కోసం వెళ్లగా అక్కడ షణ్ముఖ్ గంజాయి తాగుతున్నట్టు గుర్తించారు. ఇంట్లో 16 గ్రాముల గంజాయి, పలు రకాల డ్రగ్స్ పట్టుకున్నారు. ఇరువురిని అరెస్టు చేశారు.

# గొర్రెల స్కాంలో నలుగురి అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (అక్షరం న్యూస్) :**
గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లు, ఒక డిప్యూటీ డైరెక్టర్, ఒక జిల్లా గ్రౌండ్ వాటర్ ఆఫీసర్‌ను గురువారం అరెస్టు చేసినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ కుంభకోణంలో ఇటీవల పశుసంవర్ధశాఖ అధికారులపై క్రిమినల్ కేసు నమోదవగా.. ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన ఏసీబీ అధికారులు లోతుగా విచారణ జరిపారు.
పశుసంవర్ధక శాఖకు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్, కామారెడ్డి ఏరియా వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ డీ రవి (ఏ 3) మేడ్చల్ డీవీ అండ్ ఏహెచ్‌వో డాక్టర్ ఎం ఆదిత్య కేశవసాయి (ఏ 4) రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి పసుల రఘుపతిరెడ్డి (ఏ 5), వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ సంగు గణేశ్ (ఏ 6) కొందరు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మకయ్యి, నకిలీ ఖాతాలు సృష్టించి దాదాపు రూ.2.10 కోట్ల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఏసీబీ అధికారులు తేల్చారు.

ఈ నలుగురు అధికారులు ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం తీసుకురావడంతో అరెస్టు చేసినట్టు తెలిపారు. అరెస్టు అనంతరం నలుగురిని ఏసీబీ కోర్టు హాజరుపర్చారు. కోర్టు వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. గొర్రెల పంపణీ పథకం కోసం ప్రకాశం జిల్లాకు చెందిన 18 మంది నుంచి గొర్రెలను కొనుగోలు చేయడంలో పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు కేశవసాయి, రవి..రంగారెడ్డి జిల్లాకు చెందిన గొర్రెల పంపిణీ కాంట్రాక్టర్లు మోయినుద్దీన్, ఆయన కుమారుడు ఇక్రమ్‌తో కలిసి మొత్తం 133 యూనిట్ల (ఒకోయూనిట్‌కు 21 చొప్పున)ను కొని, ఆ డబ్బును తమకు చెల్లించలేదని ప్రకాశం జిల్లాకు చెందిన ఏడుకొండలు అనే వ్యక్తి గచ్చిబౌలి స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పరిశీలించిన పోలీసులు ఎస్‌ఐఆర్‌లో ఇద్దరు అసిస్టెంట్ డైరెక్టర్లతో పాటు కాంట్రాక్టర్లుగా ఉన్న తండ్రీ కొడుకులను నిందితులుగా పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కేసును ఏసీబీ విచారణ చేపట్టి.. నలుగురిని అరెస్టు చేసింది.

# 500 చెల్లిస్తే గ్యాస్ సిలిండర్

దరఖాస్తులపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్‌కమిటీతో సమీక్ష నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయా పథకాల అమలుకు అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వారం రోజుల్లో మరో రెండు గ్యారెంటీలను అమలుచేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని సూచించారు. వీటిని ఈ నెల 27 లేదా 29 తేదీల్లో అమలుచేయాలని సూచనప్రాయంగా నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని స్పష్టంచేశారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా? లేదా ఏజెన్సీలకు చెల్లించాలా? ఈ క్రమంలో ఉన్న అడ్డంకులు, ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై పౌరసరఫరాలు, ఆర్థికశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**రేషన్‌కార్డు ఉంటే గృహలక్ష్మి అమలు**

ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావులేకుండా గృహజ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలుచేయాలని విద్యుత్తు శాఖ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెల్ల రేషన్‌కార్డు ఉండి 200 యూ నిట్ల లోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులందరికీ గృహజ్యోతి కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు.
ప్రజాపాలన దరఖాస్తుల్లో కార్డు నెం బర్లు, కనెక్షన్ల నెంబర్లలో తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే సవరించుకునే అవకాశమివ్వాలని ఆ దేశించారు. అన్ని విద్యుత్తు బిల్లు కలెక్షన్ సెం టర్లు, సర్వీస్ సెంటర్లలో ఈ సవరణ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ప్రజలందరికీ తెలిసేలా విద్యుత్తుశాఖ ప్రచారం చేయాలని కోరారు. తప్పులను సవరించుకున్న అర్హులందరికీ ఏప్రిల్ నుంచి ఈ పథకాన్ని వర్తింపజేయాలని, అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టంచేశారు. సమావేశంలో సీఎస్ శాంతికుమారి, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ బడులకు దీటుగా రెసిడెన్షియల్ స్కూళ్లు

అందులో భాగంగానే ఈ ఏడాది రూ.2,500 కోట్ల నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 100 ఎస్సీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలల భవన నిర్మాణాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇందుకు మధిర నియోజక వర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని వివరించారు. ఒక్కొక్క గరుకుల భవనానికి ప్రభుత్వం రూ.25 కోట్ల చొప్పున నిధులను మంజూరు చేసిందని వెల్లడించారు. ఇక నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు కోచింగ్ సౌకర్యార్థం నియోజకవర్గాల వారీగా నాలెడ్జ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు.

# కానిస్టేబుళ్ల శిక్షణకు 30 శాతం అభ్యర్థులు డుమ్మా..!

అయితే తొలిరోజు భారీగా శిక్షణార్థులు గైర్హాజరవడం పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. తొలిరోజు సుమారు 2,833 మంది హాజరుకాలేదు. దీంతో కారణాల అన్వేషణలో ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు. కానిస్టేబుల్ శిక్షణకు రాష్ట్రవ్యాప్తంగా 13,953 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. వీరిలో తొలి దశలో 9,333 మందికి శిక్షణ ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లు, పీటీసీలు, సీటీసీలు వంటి తదితర 28 కేంద్రాల్లో శిక్షణను ప్రారంభించారు. శిక్షణ తొలిరోజు దాదాపు 6,500 మంది మాత్రమే హాజరయ్యారు.
హైదరాబాద్ అంబర్‌పేట పోలీస్ శిక్షణ కళాశాలలో 650 మందికిగానూ 482 మంది మాత్రమే వచ్చారు. ఇక మేడ్చల్ పీటీసీలో 509కి 422 మంది, కరీంనగర్ పీటీసీలో 1000కి 675 మంది, వరంగల్ నగర శిక్షణ కేంద్రంలో 250కి 201మంది మాత్రమే హాజరయ్యారు. దాదాపు అన్ని కేంద్రాల్లో ఏ ఒక్కచోట పూర్తి అ–టె–ండెన్స్ కనిపించలేదు. మొత్తంగా సుమారు 30 శాతం మంది హాజరుకానట్లు అధికారులు వెల్లడించారు. దీంతో కారణాలను అన్వేషించడంపై ఉన్నతాధికారులు దృష్టి సారించారు.
ఎంపికైన వారిలో పలువురు ఇతర ఉద్యోగాలు సాధించడం ఇందుకు ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయులు, స్టాఫ్‌నర్స్‌ల పోస్టులు దక్కించుకున్నందునే పలువురు శిక్షణకు గైర్హాజరైనట్లు అంచనా వేస్తున్నారు. హాజరుకాని అభ్యర్థుల్లో మహిళా కానిస్టేబుల్ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. మరోవైపు కేసులు ఉన్న కారణంగా కొందరు శిక్షణకు హాజరు కాలేదని సమాచారం. దీనిపై ఎలా ముందుకెళ్లాలన్న దానిపై పరిశీలిస్తున్నామని పోలీస్ నియామక మండలి ఆలోచనలో పడింది.

**బ్యాక్‌లాగ్ పోస్టులు భారీగా పెరిగే అవకాశం..**

తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి ఆధ్వర్యంలో 4,965 సివిల్, 4,423 ఏఆర్, 100 ఎస్‌ఏఆర్ సీపీఎల్, 5,010 టీఎస్‌ఎస్‌పీ, 262 ఐటీ అండ్ సీ, 121 పీటీ–వో కానిస్టేబుళ్ల భర్తీకి 2022లో నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ ప్రకారంగా అన్ని విభాగాల్లో కలిపి 14,881 మందిని ఎంపిక చేయాలి. కానీ నియామక ప్రక్రియలో తగినంత మంది అర్హత సాధించలేకపోయారు. దీంతో 13,953 మందిని మాత్రమే ఎంపిక చేశారు. దీంతో 928 పోస్టులు బ్యాక్‌లాగ్ కింద మిగిలిపోయాయి. ఇక ఇప్పుడు శిక్షణకూ పెద్ద సంఖ్యలో గైర్హాజరవడంతో బ్యాక్‌లాగ్‌ల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# సింగరేణిలో 272 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

మేనేజ్‌మెంట్ ట్రైనీ (హైడ్రో జియాలజిస్ట్) ఈ2 గ్రేడ్ 2 పోస్టులు, మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్) ఈ2 గ్రేడ్ 18 పోస్టులు, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ ఈ1 గ్రేడ్ మూడు పోస్టులు ఉన్నట్టు ఆయన తెలిపారు. జనరల్ డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ (జీడీఎంవోస్) ఈ3 గ్రేడ్ 30 పోస్టులు, నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో సబ్ ఓవర్సీర్ ట్రైనీ (సివిల్) ఈఅండ్‌ఎస్ గ్రేడ్–సీలో 16 పోస్టులు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. మార్చి 1 నుంచి 18లోపు దరఖాస్తు చేసుకోవాలని సీఎండీ సూచించారు.

# ఉద్యోగాలు అడిగితే పోలీస్ స్టేషన్ కు పంపుతారా

మంగళగిరి, : దగా డిఎస్సీ కాదు మెగా డీఎస్సీ అమలు చేయాలని అడుగుతూ, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తే గాయపరిచి పోలీస్ స్టేషన్ కు తరలిస్తారా అంటూ ఏపీ సీసీ అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిసిసి అధ్యక్షురాలు షర్మిల నేతృత్వంలో ఏపీ సచివాలయాన్ని ముట్టడించే కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా షర్మిల తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

పోలీసుల తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేషన్ ఆవరణలోనే నిరసన తెలిపారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మెట్రో తీసుకురావడం చేతకాలేదు ఉద్యోగాలు ఇవ్వటం చేతకాలేదు కానీ జర్నలిస్టులను కొట్టడం ప్రశ్నిస్తే గాయపరచడం పోలీస్ స్టేషన్లో పెట్టడం మాత్రం చేతనైంది అని మండిపడ్డారు. ఇది నమ్మించి వంచన చేయటం కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామాలు చేయాలని అడిగారని అన్నారు.

అధికారంలోకి వచ్చిన ఆయన వైఎస్ఆర్సిపి ఎంపీల చేత ఎందుకు రాజీనామాలు చేయించడం లేదని సూటిగా ప్రశ్నించారు. బిజెపికి ఊడిగం చేస్తున్నారంటూ మండిపడ్డారు. భర్తీ చేస్తామన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు లో ఎన్ని భర్తీ చేశారని ప్రశ్నించారు. వాలంటీర్లు, సచివాలయాల ఉద్యోగుల పేరుతో తమ సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు. ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామన్న ఉద్యోగాలను భర్తీ చేయలేదని హామీ ఇచ్చిన రెండు లక్షల 30 వేల ఉద్యోగాలలో కేవలం 2,457 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని అంటే రెండు శాతం కూడా భర్తీ చేయలేకపోయారని అన్నారు.
మెగా డీఎస్సీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన హామీ అని అన్నారు. ఆయన వారసులుగా చెప్పుకుంటున్న వారు నేడు మెగా డీఎస్సీ ని అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని సాధ్యం కానీ ఆంక్షలు పెట్టి దగా డిఎస్సి తీసుకువచ్చారని అన్నారు. జాబ్ క్యాలెండర్లు విడుదల చేస్తామని చెప్పి అలా చేయకుండా సాక్షి క్యాలెండర్ విడుదల చేశారని ఎద్దేవా చేశారు. 23 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.
ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయాల్సిన ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలన్నీ ఎన్నికల తర్వాత నీటి మీద రాతలు అయిపోయాయని పేర్కొన్నారు. ఆయా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 47 మంది నాయకులను వివిధ ప్రాంతాల నుంచి పోలీసులు అరెస్ట్ చేసి మంగళగిరి స్టేషన్ కు తరలించారు. సుమారు రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ లో ఉంచిన పోలీసులు అనంతరం విడుదల చేశారు.

# నన్ను దూషించడం తప్ప కాంగ్రెస్‌కు ఎజెండా లేదు

భారతదేశం కోసం కాంగ్రెస్‌కు ఎలాంటి ఎజెండా లేదని, తనని దూషించడమే ఆ పార్టీ ఏకైక లక్ష్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వారు ఎంత బురద చల్లితే.. అంతే ప్రతిష్టాత్మకంగా 370 కమలాలు (తన పార్టీ గుర్తును ఉద్దేశిస్తూ) వికసిస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసలు భవిష్యత్తే లేదని ఆయన దుయ్యబట్టారు. బంధుప్రీతి, బుజ్జగింపు, అవినీతి వంటి అంశాలు రాజకీయ లక్ష్యాలుగా మారితే.. అప్పుడు దేశ అభివృద్ధిపై దృష్టి సారించలేరని పరోక్షంగా కాంగ్రెస్‌కి చురకలంటించారు. తమ ప్రభుత్వం పేదల కోసం దాదాపు 4 కోట్ల పక్కా (కాంక్రీట్) ఇళ్లను నిర్మించిందని చెప్పారు. కాగా.. ఈ నెల ప్రారంభంలో పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ ఇదే నమ్మకాన్ని వెలిబుచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డీఏకి 400కు పైగా సీట్లు వస్తాయని, బీజేపీ కనీసం 370 సీట్లు గెలుచుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మహేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దు

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్ పిటిషన్‌పై కోర్టు ఆదేశం


నాంపల్లి, ఫిబ్రవరి 22 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డిపై ఎలాంటి అనుచిత వాఖ్యలు చేయరాదని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులోని 11వ అదనపు జడ్జి ఆర్ డ్యానీరుత్ మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు. హైకోర్టు న్యాయవాది రాపోలుభాస్కర్‌పై మహేందర్‌రెడ్డి దాఖలుచేసిన పరువునష్టం కేసు విచారణ సందర్భంగా పిటిషనర్ పరువుకు భంగం కలిగించేలా వ్యాఖలు చేయరాదని, వీడియో, ఆడియోలను, వ్యాసాలను, సభల్లో సమావేశాల్లోకానీ, ఇంటర్యూల్లో, సామాజిక మాధ్యమాల్లో, టీవీ ఛానళ్లలో పత్రికాముఖంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయరాదని ఆదేశించింది. తనపై న్యాయవాది చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, పేరు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లేవిధంగా తప్పుడు ఆరోపణలు చేశారని పిటిషనర్ కోర్టుకు వివరించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు తప్పుడు సమాచారాన్ని ప్రజలకు తెలియజేస్తున్నారని తెలిపారు. దీంతో తదుపరి విచారణ పూర్తయ్యేవరకు సంయమనం పాటించాలని రాపోలు భాస్కర్‌కు కోర్టు సూచించింది. తదుపరి విచారణను మార్చి 11వ తేదీకి వాయిదా వేసింది.




# ఐఎంజీ కేసులో అధికారులపై చర్యలేవి?

**చంద్రబాబు ప్రభుత్వ భూబాగోతంపై హైకోర్టు ప్రశ్న**
**దోషులు ఇప్పటికీ ప్రభుత్వంలోనే ఉన్నారని వ్యాఖ్య**
**హైదరాబాద్‌లో వేలకోట్ల భూమి కాజేసే కుట్ర**
**2003లో ఐఎంజీభరతకు భూములు రాసిచ్చిన చంద్రబాబు**

హైదరాబాద్, ఫిబ్రవరి 22 : హైదరాబాద్‌లో సుమారు రూ.లక్ష కోట్ల విలువైన భూములు, స్టేడియాలను అప్పనంగా ఐఎంజీభరత అనే సంస్థకు ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో నాటి సీఎం నారా చంద్రబాబునాయుడి ప్రభుత్వం అప్పగించేందుకు చేసిన ప్రయత్నాలకు సంబంధించిన కేసులో హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి సూటిగా ప్రశ్నలు సంధించింది. భూముల రిజిస్ట్రేషన్లను ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రద్దుచేసిన తర్వాత ఆరోపణలు ఎదుర్కొన్న అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని నిలదీసింది. ఒక ప్రైవేటు కంపెనీకి అడ్డగోలుగా భూములను అప్పగించారని చెప్పి స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం, ఆ తర్వాత అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించింది.



# విజయసంకల్ప యాత్ర విజయవంతం చేయండి : దుగ్యాల ప్రదీప్

## కలసి కదులుదాం మరోసారి మోడీని గెలిపిద్దాం అనే నినాదాలతో యాత్ర కొనసాగింపు



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 22 అక్షరం న్యూస్**

బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కార్యాలయంలో 25న ఆదివారం రోజున పెద్దపల్లి అసెంబ్లీలో జరిగే బస్సు యాత్ర సమీక్ష సమావేశం నిర్వహించారు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొనడం జరిగింది అనంతరం బిజెపి నాయకులు దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన కొమరం భీం క్లస్టర్ అదిలాబాద్ నిజామాబాద్ పెద్దపల్లి పార్లమెంట్ బస్సు యాత్ర బాసరలో విజయ సంకల్ప యాత్ర ప్రారంభమై అదిలాబాద్ నిర్మల్ మంచిర్యాల్ రామగుండం మంథని మీదుగా 25వ తేదీన ఉదయం పెద్దపల్లి అసెంబ్లీలోని కాల్వ శ్రీరాంపూర్ మండలనికి ప్రవేశిస్తుందని అన్నారు బస్ యాత్ర కాల్వ శ్రీరాంపూర్ నుండి పెద్దపల్లికి వచ్చి కూనారం రోడ్డులో ఘనంగా స్వాగతం పలకడం జరుగుతుందని కమాన్ నుండి జెండా చౌరస్తా వరకు రోడ్ షో యాత్ర కొనసాగుతుందని తెలిపారు అనంతరం జెండా చౌరస్తాలో పబ్లిక్ మీటింగ్ ప్రజలను ఉద్దేశించి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రసంగిస్తారని తెలిపారు అనంతరం పెద్దపల్లి నుండి జూలపల్లి లో ప్రవేశించి జులపల్లి మీదుగా ధర్మారంకు యాత్ర కొనసాగుతుందని తెలిపారు ఈ విజయ సంకల్పయాత్ర కలిసి కదులుదాం మరోసారి మోదిని గెలిపిద్దాం అనే నినాదంతో ముందుకు సాగుతుందని సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ నినాదమే విధానంగా నూట నలభై కోట్ల భారతీయుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో భారతదేశం అనేక అద్భుత విజయాలను సాధించిందని మోడీ నాయకత్వంలో దేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా గణనీయంగా పెరిగింది పేదరికం ఘనంగా తగ్గింది అని అన్నారు తెలంగాణలో బిఆర్ఎస్ పాలన పోయి కాంగ్రెస్ ఏర్పడింది కానీ ప్రజల కష్టాలలో మాత్రం మార్పు లేదు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణను అనేక విధాలుగా మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు అదే పంతా కొనసాగిస్తుంది ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీ లపై పెద్ద ఎత్తున ప్రచారం చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో ఆలస్యం జరుగుతుందని గత ప్రభు ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలక్షేపం చేసినట్లయితే తప్పకుండా ప్రజల ప్రక్షాన ఉండి వాటిని అమలు చేసే వరకు పోరాడుతామని తెలిపారు ఈ సమీక్ష సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు బిజెపిపీ సీనియర్ నాయకులు మీస అర్జున్ రావు తంగెడ రాజేశ్వర్ రావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రూపురెడ్డి ఆదిరెడ్డి మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ కారంగుల శ్రీనివాస్ కూకట్ల నాగరాజు రాజన్న పటేల్ కోదాటి రమణారావు కొప్పుల మహేష్ జంగ చక్రధర్ రెడ్డి పోల్సాని సంపత్ రావు మహేందర్ యాదవ్ ఆదికేషవ రావు పిన్నింటి రాజు పర్శ సమ్మయ్య పల్లెసదానందం చాతరాజు రమేష్ రాజవీరు మొరమనోహర్ సొడబబు వేల్పుల సత్యం వేల్పుల రమేష్ ఎర్రోళ్ల శ్రీకాంత్ అన్వేష్ పెంజర్ల రాకేష్ పిట్ట వినయ్ తదితరులు పాల్గొన్నారు

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

-గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



**వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం /ఫిబ్రవరి 22 అక్షరం న్యూస్/**

రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సూచన మేరకు గురువారం ఖానాపురం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిగా యాత్ర ప్రముఖ్ రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 28న నర్సంపేట నియోజకవర్గంలో విజయ సంకల్ప యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేసిన పనులు,సాధించిన అభివృద్ధి, రాష్ట్రానికి కేంద్రం విడుదల చేసిన నిధులు,పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుడి పుడి రాధ కృష్ణ,సీనియర్ నాయకులు భూక్య లక్పతి,అటిక కుమార్ స్వామి,బి జె వై ఎం మండల అధ్యక్షులు బూడిద ముకేష్ యాదవ్ ,నార్లపురం పాపయ్య,అజ్మీరా రమేష్,ఆబోతు మహేందర్,రమేష్,రాజు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా రోడ్లు, ఇబ్బందులు పడుతున్న ప్రజలు.

-దుర్భరంగా మారిన పట్టణ రోడ్లు.

-నరక ప్రాయమైన ప్రయాణం.

-స్పందన కరువైన వైనం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 22, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణ రోడ్ల దుస్థితి దారుణంగా తయారయ్యింది. ముఖ్యంగా అంబేడ్కర్ విగ్రహం మొదలు గట్టెపల్లి రోడ్డు వరకు రోడ్లు గుంతల తో నిండి ప్రయాణానికి ఈ మాత్రం అనువుగా లేక ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే వారు లేరు. ప్రతీ రోజు ఎవరో ఒకరు ప్రమాదానికి గురవడం రోజూ వారీ కార్య క్రమంగా మారింది. ఈ రోడ్డు పై ప్రయాణించాలంటే ప్రమాదాలు కొని తెచ్చుకోవడమే. రోడ్డు నిర్మాణం త్వరలోనే జరుగుతుందని,హామీల పర్వం మాత్రం కొన సాగుతూనే ఉంది. అడ్డు అదుపు లేకుండా, అధిక బరువుతో,పెద్ద,పెద్ద,రాళ్ల తో క్యూరీ' లారీలు,బియ్యం లారీలు, ట్రాక్టర్లు, బస్సుల తో పాటు ద్వి చక్ర వాహనాలు, ఆటోలు విరివిగా ఈ రహదారి నుంచి ప్రయాణం సాగిస్తున్నాయి. సుల్తానాబాద్ నుంచి జమ్మికుంట, కాల్వ శ్రీరాంపూర్ లకు వెళ్ళే ప్రధాన రహదారి కావడం తో ఈ రోడ్డు చాల రద్దీగా ఉంటుంది. అధిక దుమ్ము ధూళి తో రోడ్డు కిరువైపుల నివాసముంటున్న ప్రజలు, పుర పాలక సంఘం లో ఫిర్యాదు చేయగా ,దుమ్ము, ధూళి, లేవకుండా ప్రతీ రోజు రోడ్డు పై నీళ్ళు చల్లే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం తో ధూళి, దుమ్ము.తగ్గినా రోడ్లన్నీ బురదగా మారి ఇంకా సమస్యలు పెరుగుతున్నాయి. రోడ్ల పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడిన కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్లపై రాకపోకలు సాగించడం వాహనదారులకు సవాలుగా మారుతోంది. అధికారులు ఎన్నో కారణాలు, నాయకుల పరంగా మరెన్నో కారణాల తో సమయం దాట వేయడం తప్ప రోడ్డు నిర్మాణ పనులు మొదలు కావడం లేదు. ప్రతీ రోజు స్థానిక పట్టణ వాట్సప్ గ్రూపుల్లో ఈ సమస్య పై యువకులు,పట్టణ వాసులు గగ్గోలు పెడుతున్నా, ఎలాంటి స్పందన లేకోవడంతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఇదిలా ఉంటే పట్టణ వీధుల్లో మిషన్ భగీరథ పైపు లైన్ వేయడం కోసం చేసిన తవ్వకాల కారణంగా రోడ్లన్ని దెబ్బ తిన్నాయి. ఈ రోడ్లను మరమ్మతు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ పంచాయతీ నుంచి మున్సిపల్ గా మారిన కూడ పట్టణం లో ఎలాంటి వసతులు సమకూరలేదు. పేరుకు మాత్రమె మున్సిపాలిటీ, అభివృద్ధి కు ఆమడ దూరం అన్నట్లుగా ఉంది. అధికార వర్గం తో పాటు పాలక వర్గ ప్రతినిధులు పట్టణ అభివృద్ధి, ముఖ్యంగా ఈ రోడ్డు నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు, యువకులు కోరుతున్నారు.

## సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం...

-దేశ రైతు శుభకరణ్ సింగ్ కు జోహార్లు...



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 22 (అక్షరం న్యూస్):-**

దేశ రాజధాని ఢిల్లీలో శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కేంద్ర ప్రభుత్వ కాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలంగాణ రాష్ట్ర సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిన్నటి రోజున ఖానౌరి సరిహద్దు సమీపంలో జరుగుతున్న రైతుల శాంతి నిరసనలో 24 సంవత్సరాల రైతు శుభ కరణసింగ్ మృతికి ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని, హర్యానా పోలీసుల రబ్బర్ బుల్లెట్ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన శుభకరణ్ సింగ్ పాటియాలోని రాజేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని, ఇది ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ హత్య అని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఆందోళన చేస్తున్న వారిలో ఇద్దరు రైతులు గుండెపోటుతో మరణించారని మాది రైతు అనుకూల ప్రభుత్వం చెప్పుకుంటున్న నరేంద్ర మోడీ రైతులను హత్య చేయడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. కాల్పులు చేయించింది మోడీ ప్రభుత్వం అని కాల్పులు చేసింది హర్యానా సర్కారు అని కాల్పులు జరిపింది పంజాబ్ రైతాంగం మీద అని ఇంకెంతమంది రైతులను నరేంద్ర మోడీ పొట్టన పెట్టుకుంటారని ఆయన ప్రశ్నించారు. గతంలో మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని దేశ రైతాంగం తమ న్యాయమైన డిమాండ్ల కొరకు ఆందోళన చేస్తుంటే వారిపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడంలో ప్రభుత్వ ఉద్దేశం ఏమిటి అని, దేశ రైతు అన్న దాతలను కేంద్ర ప్రభుత్వ ఇప్పటికే వందలాదిమందిని పొట్టన పెట్టుకున్నదని, ఓట్ల కోసం దొంగ పూజలు దొంగ మౌనవ్రతాలు చేస్తున్న నరేంద్ర మోడీ రైతులు వ్యవసాయ కార్మికులు గుర్తించాలని రైతుల చేతులకు బేడీలు వేసిన కేసిఆర్ ప్రభుత్వం శంకరగిరి మా న్యాలు పట్టిందని.... రేపు బిజెపికి దాని మిత్రపక్షాలకు కూడా ఇదే గతి పట్టనున్నదని వారు హెచ్చరించారు. కార్యక్రమం లో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్య. కా. సం. జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, శ్రీను, మండలఅధ్యక్షులు ఊదర వెంకన్న, రైతు సంఘం నాయకులు అంబటి బిక్షం నాయకులు కొమ్రరాజు వెంకట్, గుడిపాటి శ్రీహరి, పఠాన్ హుస్సేన్, ఫాతిమ బేగం పాల్గొన్నారు

# ఎక్సెలెంట్ బాషా హై స్కూల్‌లో ఘనంగా ఫేరివెల్‌డే వేడుకలు




**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, ఫిబ్రవరి 22, (అక్షరంన్యూస్):**

పినపాక మండలం లోని బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ బాషా హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఫెరివెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఎక్సెలెంట్ స్కూల్ అఫ్ గ్రూప్ అఫ్ చైర్మన్ ఎండీ ఖాదర్ హాజరయ్యారు. వారికి తొమ్మిది వ తరగతి, పదవ తరగతి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు పరీక్షల సమయం చాలా దగ్గరలో ఉన్నాయి,పరీక్షలు ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయి కాబట్టి విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, మీ తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యతలు తేవాలని అన్నారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన అన్నారు. గత సంలో పదవ తరగతి విద్యార్థులు గణితం లో 10 జి పి ఏ పాయింట్స్ సాధించడం చాలా గొప్ప విషయంని అన్నారు.

ఎక్సెలెంట్ స్కూల్ గ్రూప్ అఫ్ కరెస్పాండంట్ ఎండీ యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువులో బాగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలని మొదటి 20 సం"రాలు కష్టపడి చదివితే తరువాత 40 సం"లు సుఖం గా జీవించొచ్చు అని అన్నారు. సాంస్కృతిక అంశాలు వచ్చిన అతిధులను ఆకుట్టుకున్నాయి.. అమ్మాయిలు, అబ్బాయిలు పోటీ పడి నృత్యాలు చేసి అలరించారు..

ఈ కార్యక్రమంలో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండీ ఎండీ యాకుబ్ షరీఫ్, ఎండీ ఖాన్, ముక్కు నర్సారెడ్డి, బందారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పాత పాల్వంచ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /ఫిబ్రవరి.22/ అక్షరం న్యూస్**

పాత పాల్వంచలోని ప్రసిద్ధి చెందిన శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. గురువారం బ్రహ్మోత్సవాల మొదటి రోజు దేవాలయం ప్రధాన పూజారి కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి సుప్రభాతం, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, నీరాజనము, తీర్థగోష్ఠి, భగదఘ్న, విశ్వక్సేన పూజ, భగవత్ పుణ్యాహవచనము, దీక్షాధారణ, అంకురారోహణము, అలంకరణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న కొత్వాలశ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల మొదటి రోజు డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కైంకర్యానికి కొత్వాల పట్టు వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమాల్లో కిలారి సుజాత, పుప్పాల వెంకటేశ్వరరావు, పాశం పార్వతమ్మ, జ్యోతి, రాఘవమ్మ, కమల, రత్నమ్మ, మల్లేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం భక్తులకు పొంగులేటి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.22/అక్షరం న్యూస్**

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం జాతరకు కొత్తగూడెం నుండి వెళున్న భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం చెందిన యూత్ సభ్యులు రెండో రోజు కూడ అన్నదానం కార్యక్రమం చేపట్టారు. రెండేళ్లకు ఓసారి జరిగే ఈ జాతరలో సమ్మక్క సారక్క లను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకోవడానికి వెళ్తున్న భక్తుల కోసం, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆర్టీసీ సిబ్బందికి అన్నదానం చేయడం తమ అదృష్టమన్నారు. సమ్మక్క సారక్క ల దీవెనలతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరులు ప్రసాద్ రెడ్డి కి ఖమ్మం ఎంపి టికెట్ దక్కాలని ఆకాంక్షించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు ఆకునూరి కనకరాజు, ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర బాబు, లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ భద్రమ్మ, మాజీ సర్పంచ్ భావసింగ్, తాండ్ర నాగబాబు, నాగారం చారి, మాజీ ఎంపీటీసీ దేవరగట్ల శీను, రేగళ్ల భద్రయ్య, దేవరగట్ల ప్రసాద్, బొల్లం రామయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గరాశి సమ్మయ్య, ఇజ్జగాని రవి గౌడ్, అప్పారావు, తాళ్ళూరి సత్యనారాయణ, కాంట్రాక్టర్ మహేష్, ఖమర్ బాయ్, వెంకట్, ఎంఎన్ రెడ్డి, యూత్ నాయకులు ఈర్ల శ్యాం, జక్కపల్లి ప్రసాద్ బాబు, దుర్గరాశి సతీష్, నిరంజన్ రెడ్డి, టాటూ నవీన్, పండు, గోపి, ప్రవీణ్, సందీప్, జగదీష్, విద్యాసాగర్, సునీల్, నవీన్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి, రాజలక్ష్మి, రమాదేవి కార్యకర్తలు, అభిమానులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.22/ అక్షరం న్యూస్**

భక్తులకు బాసటగా నిలిచి వారి దాహం తీర్చేందుకు తాగునీటి చల్లని మజ్జిగ అందివ్వాలనే ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం టౌన్ యూత్ అధ్యక్షులు పోతురాజు రవి ముందుకు వచ్చారు. ఆయన ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ లో మేడారం వెళ్తున్న భక్తులకు, ప్రయాణికులకు కొత్తగూడెం బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకోని ఎండల వల్ల భక్తులు ఇబ్బంది పడకూడదని మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమ్మక్క సారక్కల దయతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ టౌన్ కార్యదర్శి ఆనంద్ అగర్వాల్, సందీప్, శ్రావణ్, షారుఖ్, రాకేష్, డీఎం మధు, సునీల్, అలీభాయ్, లోకేశ్, సునిల్, శివ, పవన్, సురేష్, శాంతిరాజ్, డీజే నవీన్, సన్ని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షీరాభిషేకం



**రామగిరి )పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 22 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలోని బేగంపేట లోని రాజరాజేశ్వర దేవలయ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు కొండా సురేఖ చిత్రపటాలకు అర్చక సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. గత బిఆరెస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న దూప దీప నైవేద్య (డిడిఎన్) వేతనాలను విడుదల చేసినందుకు గాను ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వేతనల విడుదలకు కారణమైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అర్చకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తగడ్డల శివచందర్ పానకంటి సంతోష్ శర్మ సత్యనారాయణ చార్యులు కృష్ణమాచార్యులు మురళీధర్ చారి విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల జంటకు అనురాగ దంపతుల పురస్కారం ప్రధానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 22 అక్షరం న్యూస్**

రామగిరి మండలం సెంటనరికాలనీకి చెందిన భద్రకాళీ ఉపాసకులు, ఆగమశాస్త్ర కోవిధులు డాక్టరేట్ గ్రహిత సముద్రాల విజయసారథి-మాధవి జంటకు అనురాగ దంపతుల పురస్కారం-2024 అవార్డును హైద్రాబాద్ చిక్కడపల్లి లోని సాంస్కృతిక కార్యక్రమాల వేదిక శ్రీ త్యాగరాజ గాన సభ నందు బుధవారం ప్రధానం చేయడం జరిగింది. శిఖరం ఆర్ట్ థియేటర్స్ హైద్రాబాద్ వారు అన్యోన్యముగా ఉంటూ ఉమ్మడి కుటుంబాలకు ప్రతికగా ఉన్న ఐదు నుండి పది జంటలకు రెండు సంవత్సరాలకొకసారి ఈ అవార్డును ప్రధానం చేస్తారు. అనురాగానికి మరింత స్ఫూర్తిగా రాబోయేరోజుల్లో మరింత అన్యోన్యంగా, అనురాగంగా ఉండాలనే కాంక్షతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వహకులు కృష్ణగ తెలిపారు. ప్రముఖ రంగస్థల నటులు, యువ కళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలాచారి, ప్రముఖ కెరళ జ్యోతిష్య నిపుణులు, హారతి సామ్రాట్ శివనరసింహన్, సామాజిక వేత్తలు డాక్టర్ కొత్త కృష్ణవేణి-శ్రీనివాస్ దంపతులు ల చేతుల మీదుగా మాధవి-విజయసారథి దంపతులు ఈ అవార్డును అందుకున్నారు. అనురాగ దంపతులకు అందజేసిన ముత్యాల దండలను మార్చుకుని, దంపతులిరువురికి తలపై కిరీటాలు ధరింపి, శాలువాకప్పి, అవార్డు జ్ఞాపికఅందజేసి ఘనంగా సన్మానించారు. ఈ అవార్డుకు ఎంపికైన మాధవి-విజయసారథి దంపతులను పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# 807 మందికి స్థలం పంపిణీ చేయకపోతే ఒక్కరోజు నిరసన నిద్ర చేసి పాలకవర్గాన్ని నిద్ర లేపుతాం

**-స్థలాల లబ్ధిదారుల ఎంపిక అప్పుడు హడావుడి చేసిన కౌన్సిలర్లు ఎందుకు నోరు మెదపడం లేదు**

**- లబ్ధిదారులంతా వార్డుల్లో కౌన్సిలర్లను, రెవెన్యూ అధికారులను,మున్సిపల్ అధికారులను నిలదీయండి**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.22/ అక్షరం న్యూస్**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గతంలో పట్టాలు పంపిణీ చేసిన 807 మందికి స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ నినాదంతో ఈరోజు పాత కొత్తగూడెంలోని స్థలాలను బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వాసం రామకృష్ణ, మైనార్టీ నాయకుడు సాదిక్ పాషా, సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ తదితరులు ఈరోజు స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే నాలుగున్నర నెలలు గడిచిపోయిందని రెవెన్యూ లెక్కల ప్రకారం ఆరు నెలలు గడిచిపోతే పట్టాలు రద్దయ్యే అవకాశం ఉందని, రద్దయితే డ్రాలో ఎంపిక కాబడిన వారి పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పాలకవర్గం రెవెన్యూ అధికారులు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చిత్తశుద్ధితో ఎందుకు వ్యవహరించడం లేదని ప్రశ్నించారు .తక్షణమే లబ్ధిదారులకు స్థలాలు కేటాయించకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ఒక్కరోజు నిరసన నిద్ర కార్యక్రమం చేపట్టి ,రెవెన్యూ మున్సిపల్ అధికారులు పాలకవర్గాన్ని నిద్రలేపుతామని ఈసందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్,మాలోత్ వీరు నాయక్,వినయ్ తదితరులు పాల్గొన్నారు

**మున్సిపల్ చైర్మన్ మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు**



పాత కొత్తగూడెం లో లబ్ధిదారులకు గతంలో పంపిణీ చేసిన స్థలాలను మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి మరియు మున్సిపల్ అధికారులతో స్థలాల వద్దకు వచ్చి పరిశీలించారు. 15 రోజు లోపే లబ్ధిదారులకు స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే ప్లాట్లకు నెంబర్లు వేయాలని ఆదేశించారు.
హుటా హుటిగా వచ్చిన చైర్మన్ మరియు సిబ్బందికి సేవ్ కొత్తగూడెం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమ్మక్క జాతరలకు ఎన్టిపిసి 50 లక్షల ఆర్థిక సహాయం



**జ్యోతి నగర్ ఫిబ్రవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి సంస్థ గత ఏడాది మాదిరిగా ఈసారి కూడా గోదావరిఖని గోలివాడలో జరిగే సమ్మక్క జాతర ఏర్పాట్ల కోసం రూపాయలు 50 లక్షలు కేటాయించింది గత సమ్మక్క జాతరలో 24 లక్షల రూపాయల వరకు మంజూరు చేయగా ఈసారి రెట్టింపు చేసింది ఈ మేరకు ఎన్టిపిసి విఐపి గెస్ట్ హౌస్ లో గురువారం ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యామ్ లాల్ కు 30 లక్షలు, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కు 20 లక్షల రూపాయల చెక్కులు అందజేశారు గోలివాడ సమ్మక్క జాతరలో క్లీనింగ్ ఇతర ఏర్పాట్ల కోసం 30 లక్షలు గోదావరిఖని సమ్మక్క జాతరకు అవసరాల నిమిత్తం 20 లక్షలు కేటాయించారు ఈ కార్యక్రమంలో ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ డీజీఎం ప్రశాంత్ సామ్యూల్ సి ఎస్ ఆర్ అధికారి వేముగంటి యుగంధర్ రావు తదితరులు పాల్గొన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ నిధులు కేటాయించారు.

## నేడు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించిన జిల్లా కలెక్టర్ : ప్రియాంక అల



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.22/అక్షరం న్యూస్**

తెలంగాణ కుంభమేళా మేడారంలో జరిగే శ్రీ సమ్మక్క సారక్క జాతరలో ముఖ్యఘట్టమైన ది 23.02.2024 నాడు సమ్మక్క సారక్క రాకను పురస్కరించుకొని జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొనే అవకాశం ఉన్నందున స్థానిక శాసనసభ్యులు, విద్యార్థి మరియు ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తుల మేరకు రేపు జిల్లాలోని అన్ని పాఠశాలలకు స్థానిక సెలవు దినంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకల ప్రకటించారు. రేపు అనగా 23-02-2024 సెలవుకు బదులుగా, 09-03-2024 ( రెండవ శనివారం) పని దినముగా ఉంటుందని ఆమె తెలిపారు.

## రంగ రంగ వైభవంగా గరీబుపేట మినీ మేడారం జాతర

### ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆలయ ధర్మ కర్త కమిసెట్టి శాంత దేవి, కొండల్ రావు దంపతులు





**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ ఫిబ్రవరి.22/అక్షరం న్యూస్**

తెలంగాణలో జనసద్రం తలపించేలా రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారం జాతర ఆదివాసుల ఆనవాయితీగా వస్తున్నది. ములుగు జిల్లాల్లో ఉన్నటువంటి సమ్మక్క గద్దెలకు అతీతంగా ప్రతి జిల్లాలోనూ ఆదివాసులు తమ ఆనవాయితీగా చేస్తున్నటువంటి సమ్మక్క సారలమ్మ గద్దెలను కొలువుతీస్తూ కొత్తగూడెం మండలంలో రామవరానికి అతి చేరువలో గరీబుపేటలో కొలువు తీరింది. 2014 ఫిబ్రవరి లో ఆలయ ధర్మ కర్త కమిసెట్టి శాంత దేవి కొండల్ రావు దంపతుల ప్రత్యేక చేరువతో పలువురి సహకారంతో సమక్క సారలమ్మ గద్దలను నిర్మించి రెండు సంవత్సరాలకు ఒకసారి 2024 లో 6 వ సరి జాతరను జరిపిస్తున్నారు. సుజతనగర్, చిట్టిరమవరం, రామవరం, గారీబుపేట చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలను ఆకట్టుకుంటూ ఎంతో ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్నారు. చందు స్వామి ఆధ్వర్యంలో తల్లులను కంకవణం నుండి గద్దలకు చేరుస్తూ పూజలు నిర్వహిస్తున్నారు.మొక్కులు తీర్చుకుంటు భక్తులు తమ కోరికలను తీర్చు తల్లి దీవించు తల్లి కాపాడు అంటూ మొక్కలను చెల్లించుకున్నారు. ఏటు వంటి రూపం లేకపోయినా గుడి లేకపోయినా తెలంగాణ లోనే అతిపెద్ద జాతరగా కొనసాగుతు సమక్క సారలక్క నామస్మరణంతో మారు మోగింది.

## వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

### డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.22/ అక్షరం న్యూస్**

రానున్న వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాత పాల్వంచలో మిషన్ భగీరథ విభాగం అధికారులతో కొత్వాల చర్చించారు. పాత పాల్వంచలో పబ్లిక్ హెల్త్ డి.ఈ శ్రీనివాసరావు, భగీరథ ఏ. ఈ కె. సత్య, ఇంజినీర్లు డి.నవీన్కుమార్, ఎం. వెంకటేష్ లతో కలిసి కొత్వాల పర్యటించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పైప్ లైన్ నిర్మాణ పనులు అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు కాలేదని, వెంటనే పైపులైన్లు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీ వారితో కలిసి సమన్వయంగా నీటి సరఫరా ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, నీటి సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకొవాలని కొత్వాల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వజ్జల రాము, ఎండి. హబీబ్, గుర్రం నాగయ్య, పురేళ్ళ శ్రీను, అక్కల సీతారామయ్య, బొమ్మకంటి సురేష్, హాజీ, గుండు యాదయ్య, బాజీ, చావా లక్ష్మీనారాయణ, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...!

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) మీడియా డైరీ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్.**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 22 (అక్షరం న్యూస్):**

గురువారం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) మీడియా డైరీ-2024 తన క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ డైరీలో పొందుపరిచిన సమాచారం జర్నలిస్టులకే కాకుండా ప్రభుత్వ అధికారులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉందని అంటూ టీయూడబ్ల్యూజేను అభినందించారు. మీడియాతో తనకు 40 ఏళ్ల అనుబంధం ఉందని అన్నారు. నా రాజకీయ ఎదుగుదలలో మీడియా పాత్ర గణనీయంగా ఉందన్నారు. ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లకుండా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాల్సిన బాధ్యత మీడియాపై ఉంటుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే ఐజేయూ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు దాసరి దేవేందర్, జిల్లా కార్యదర్శి ముత్యం, కోశాధికారి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు తడక శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ ఫౌండర్ రేగుల దేవేందర్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, , దాడుల నివారణ కమిటీ కన్వీనర్ కొక్కుల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి తుపుకారి శ్రీనివాస్, సూర్యకిరణ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కొత్త హరి,జిల్లా కమిటీ సభ్యులు గంగుల రవికుమార్, శ్రీరాముల శ్రీధర్, మంగళగిరి శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, జాయింట్ సెక్రటరీ దూలం సంపత్, కోశాధికారి మధిరాల నరేష్, కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, గుడిసె కిషన్, ఉల్లందుల మల్లేశం,మద్దిరాల నరేష్, హబీబ్ పాషా, చందుర్తి ,కోనరావుపేట, రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, దేవారెడ్డి,అంజన్న, సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్ పాల్గొన్నారు.

## పాత కొత్తగూడెం భూ లబ్ధిదారులకు ప్లాట్ల పంపిణీకి ఏర్పాట్లు

### పాత కొత్తగూడెంలోని లే అవుట్ ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఫిబ్రవరి.22/ అక్షరం న్యూస్**

కొత్తగూడెం పురపాలక సంఘం పరిధిలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణము చేసుకొనుటకు గాను పట్టణంలోని పాత కొత్తగూడెం ఏరియా నందు గల ప్రభుత్వ భూమిని గుర్తించి అందులో 75 గజములతో కూడిన 807 ప్లాట్ లను లేఅవుట్ తయారు చేసి గత శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అద్వర్యంలో లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలను గతంలో ఇవ్వడం జరిగినసంగతి తెలిసిందే. కాగా సదరు లబ్దిదారులకు కేటాయించినటువంటి ప్లాట్ లబ్ధిదారులకు ఇచ్చు విషయమై మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకోని వెళ్ళగా శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు సానుకూలంగా స్పందించి అట్టి లబ్దిదారులకు భూమిని కేటాయించుటకు గాను తగు చర్యలు తీసుకోనవలసినదిగా ఆదేశించడం జరిగినది. శాసన సభ్యుల ఆదేశాల మేరకు పాత కొత్తగూడెం ఏరియా నందు గల ఇళ్ళ పట్టాలు మంజూరు చేసినటువంటి లేఅవుట్ ప్రాంతమును మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసరు ప్రభాకర్ , వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు సందర్శించి సదరు లబ్దిదారులకు 15 రోజులలో (భూమి)ని ఇచ్చుటకు గాను తగు ఏర్పాట్లు చేయవలసినదిగా టౌన్ ప్లానింగ్ అధికారి కి అదేశించడం జరిగినది.

## మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/**

నల్లబెల్లి మండలం/ నాగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ సమ్మక్క సారలమ్మ దీవెనలను ప్రజలందరిపైన ఉండాలని ఆశిస్తూ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, మండల అధికారులు , ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రాలో మీడియా పై జరిగిన దాడికి టీయూ.డబ్ల్యూ.జె (ఐ.జె.యు) నిరసన




**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ ఫిబ్రవరి.22/ అక్షరం న్యూస్**

ఆంధ్రాలో మీడియా పై జరిగిన దాడికి టీయూ.డబ్ల్యూ.జె (ఐ.జె.యు) ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టుల నిరసన ప్రదర్శన చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో టీయూ.డబ్ల్యూ.జె (ఐ.జె.యు) జిల్లా అధ్యక్షులు ఇమ%శీ%ది ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు కనుకు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర ఈశ్వర్, సత్యానంద్ , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, లక్ష్మణ్, వెలుగు రాజేందర్, ఆదాబ్ శ్రీనివాస్, గుణ సురేష్, దశరథ రజువా, కొండ జంపన్న, ఏర్పుల కరుణాకర్, శ్రీనివాస్ , కోట రాజా, సల్ల వెంకట్ సామాజిక వాదులు మద్దెల శివకుమార్, నవతన్, అల్లి శంకర్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం వెళ్తున్న భక్తులకు మాస్కులు అందజేసిన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఏర్రబోయిన రాజశేఖర్



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 22 అక్షరం న్యూస్/**

నర్సంపేట ఆర్.టి.సి. బస్టాండ్ లో మేడారం జాతరకు వెళ్తున్న భక్తులకు నర్సంపేట పట్టణ ఎస్. ఐ. శీలం రవి, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు రాజశేఖర్ లు మాస్క్ లను అందజేశారు...అనంతరం వారు మాట్లాడుతూ. మేడారం జాతరకు వెళ్తున్న భక్తులు తప్పనిసరిగా మాస్క్ లు ధరించి చర్మ,ఎలర్జీ వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు..సంస్థ నిర్వాహకుడు, సంస్థ సభ్యులు జాతర కు వెళ్తున్న దాదాపుగా ప్రతి భక్తుడికి మాస్క్ లు అందేలా చూసారు..కార్యక్రమం లో. వాలంటీర్లు భానోత్‌లినాగరాజు,భలభక్తుల ఆదర్శ్,గట్టు నాగరాజు,లు పాల్గొన్నారు

## మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పించేందుకు కృషి

**మేడారం జాతరకు 6 వేల బస్సుల ఏర్పాటు**

**ముల్కనూర్ సమ్మక్క- సారలమ్మలను దర్శించుకున్న మంత్రి పొన్నం**





**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 22 (అక్షరం న్యూస్):**

తెలంగాణ కుంభమేళా, ఆదివాసి గిరిజన జాతరైన మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పర్యటించారు. మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ, ఎర్రబెల్లి గ్రామాల సమ్మక్క- సారలమ్మలను దర్శించుకుని ఎత్తు బంగారం తో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జాతరలో భక్తులకు కల్పించిన వసతులు, సౌకర్యాలను గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతరలో విశిష్ట సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులతో ముచ్చటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పిస్తామని అన్నారు. వనదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తల్లులను కోరినట్లు చెప్పారు. మేడారం జాతర గూర్చి ప్రత్యేకంగా 6 వేల బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, చిట్టెంపల్లి ఐలయ్య, కొత్తకొండ ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు, జాతర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ ఎమ్మెల్యే చేతుల మీదుగా
# వైశ్య సంఘ భవనం శంకుస్థాపన....!

- వేములవాడ ఎమ్మెల్యే చేతుల మీదుగా వైశ్య సంఘ భవనం 8 గుంటల భూమి లో శంకుస్థాపన....!
- 8 గుంటల స్థలంలో ఆర్యవైశ్య సంఘ భవనంకు భూమి పూజ కార్యక్రమం.
- పట్టణ ఆర్యవైశ్య సోదర సోదరీమణులందరు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాము.
- రేనికింది అశోక్, కట్కూరి శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో జరుగును.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ,ఫిబ్రవరి - 22 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఈరోజు అనగా 23-02-2024 శుక్రవారం రోజున ఉదయం 8-30 గంటలకు మన పట్టణ ఆర్యవైశ్య సంఘం కు గల 8 గుంటల స్థలంలో భూమి పూజ(శంకుస్థాపన) చేయడానికి నిర్ణయించినము.ఇట్టి కార్యక్రమం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేణికింది అశోక్, మరియు భవన నిర్మాణ కమిటీ చైర్మన్ కట్కూరి శ్రీనివాస్, ఆధ్వర్యంలో జరుగుతుంది.

ఇట్టి ప్రారంభోత్సవంలి ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చేతుల మీదుగా జరుగును.

**ముఖ్య అతిథులు:**

రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్,కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బండి సంజయ్ కుమార్,వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు రాజు మాధవి, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, వేములవాడ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు,కట్కూరి శ్రీనివాస్,వేములవాడ 17వ వార్డు కౌన్సిలర్, వంగల దివ్య- శ్రీనివాస్,ఈ కార్యక్రమానికి సోదర సోదరీమణులు అందరూ తప్పకుండా హాజరు కాగలరని మనవి చేయుచున్నాము.

కార్యక్రమం అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడమైనది.

**పట్టణ ఆర్యవైశ్య సంఘం (మహాసభ)**

ప్రధాన కార్యదర్శి. నరాల శ్రీనివాస్, కోశాధికారి .కటకం సత్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్.కొత్త అనిల్,

**భవన నిర్మాణ కమిటీ**

ప్రధాన కార్యదర్శి.సామ వీర రమణ, కోశాధికారి.మోటూరి శ్రీనివాస్( లింగంపల్లి),ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్న వేములవాడ ఆర్యవైశ్య సంఘాలు.

# వాక్యాధారంతో కట్టబడని మందిరాలు నిర్జీవమైనవి...

**ప్రొఫెసర్, డాక్టర్ ఎస్. జాన్ రాజ్**

ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్)

వాక్యాధారంతో కట్టబడని మందిరాలు నిర్జీవమైనవని, అటువంటి మందిరాల్లో అపవాది బోధ, ఆచారాలు, పండుగలు, దినాలు ఉంటాయని నెల్లూరు కు చెందిన ఎసిటిసి బైబిల్ కళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. జాన్ రాజ్ అన్నారు. ఖమ్మం యావే సమాజ ప్రార్థనా మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అధ్యక్షతన రమణగుట్టలో గురువారం యావే సమాజ ప్రార్థన మందిర 8వ వార్షికోత్సవం ఘనంగా జరిగినది.

ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. జాన్ రాజ్ బైబిల్ ను బోధిస్తూ యాషువ మెస్సీయ్యను అనుసరించేవారు, పరమతండ్రి ప్రవక్తలతో మాట్లాడిన పవిత్రమైన హిబ్రూ భాషనే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. హీబ్రూ భాష నుండి ఇతర భాషల్లోకి తర్జుమా చేయు క్రమంలో అనేక దోషాలు దొర్లాయని అన్నారు. 'హల్లెలూయ' అనే పదాన్ని తొలగించి 'ప్రైస్ ది లార్డ్' అనే పదాన్ని ఆంగ్లంలోకి తప్పుగా తర్జుమా చేశారన్నారు. 'ఆదోనై' అనే పదాన్ని తొలగించి దాని స్థానంలో 'ప్రభువు, 'లార్డ్' అని తప్పుగా తర్జుమా చేశారన్నారు. అదేవిధంగా పేర్లను కూడా సృష్టికర్తయైన 'యావే' పేరును యెహోవా, జహోవాగా, 'యాషువ' అనే రక్షకుని పేరు యేసు, జీసస్, ఈసా అని ఇతర భాషల్లోకి తప్పుగా అనువదించి ఆచరించేటట్టు చేస్తున్నారని, ఇది వాక్య విరుద్ధం అన్నారు. వాక్య సంబంధమైన ప్రవక్తలు అపోస్తులలు, యాషువ మెస్సీయ, శిష్యులు ఆచరించిన పస్కా, పెంతుకోస్తు, పర్ణశాలల వంటి తదితర పండుగలను తిరస్కరించి అన్య సంబంధమైన, బైబిల్ ఆధారంలేని, బబులోను పండుగలైన క్రిస్మస్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, జనవరి అను వాటిని ఆచరిస్తూ, ఆచరింపజేస్తున్నారని వారికి పరలోకరాజ్యం లేదని, లేఖానుసారంగా వచ్చే పండుగలను ఆచరించే వారికే నిత్య రాజ్యమని ఆయన హెచ్చరించారు. ఏదైనా సందేహాలుంటే పూర్తి వివరాలకు 9989841107, 9949988217 ఈ నెంబర్లను సంప్రదించాలని అన్నారు. ముందుగా చేసిన ప్రార్థనలు, విశ్వాసులు పాడిన పాటలు ఎంతో అలరించాయి. అనంతరం బైబిల్ క్విజ్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ రత్నబాబు, ప్రసాద్ జి, స్టీఫెన్ పాల్, సువార్త సహకారులు బొజ్జ వివేక్, మోదుగు మోషే, రూప్లాల్, బాసిపంగు ప్రసాద్, ఆంబోజి జీవరత్నం, పాలడుగు జీవన్, కొరకొప్పుల డేవిడ్, పాలడుగు అనిత, పావని, సునీత, సుజాత, స్వరూప, కళమ్మ, రూతు, రిబ్కా, ఎస్తేరు, సౌమ్య, సుధాతో పాటు ఖమ్మం, వరంగల్, పైనంపల్లి, రాంపురం నుండి వచ్చిన విశ్వాసులు పాల్గొన్నారు.






# వైరా గురుకులంలో పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినిలకు అవగాహన సదస్సు..

**డా. శివకృష్ణ న్యూరో సైకియాట్రిస్ట్, డా.శశాంక దర్మటాలజీ అండ్ కాస్మటాలజీ**

ఖమ్మం /వైరా ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్)

వైరాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల నందు ప్రిన్సిపాల్ జి. విజయ కుమారి ఆధ్వర్యంలో శాన్వి హాస్పిటల్ న్యూరో సైకియాట్రిస్ట్ శివకృష్ణ మరియు డా. శశాంక (డెర్మటాలజీ అండ్ కాస్మటాలజీ ) ముఖ్య అతిథులుగా పాల్గొని పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే పదవ తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. డాక్టర్ శివకృష్ణ,శశాంక లు మాట్లాడుతూ... ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకావాలని అలాగే మనోధైర్యం కలిగి, ఆత్మవిశ్వాసంతో ఉండాలని, మానసిక ఒత్తిడిని అధిగమించాలని, సరైన మోతాదులో ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు కలిసి డాక్టర్ శివకృష్ణ, శశాంకలను శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె. కుసుమ తిరుమలాయపాలెం గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్, శాన్వి హాస్పిటల్ మేనేజర్ చింతమల్ల అంజయ్య మరియు ఆధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిపై ఎంపీ నామ ఆరా



**ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్ )**

మధిర టీడిపి మహిళా నాయకురాలు మన్నేపల్లి రత్నకుమారి భర్త, రిటైర్డ్ ఏఎస్ఐ ప్రసాద్ గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం - వైరా ప్రధాన రహదారి లో కొణిజర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు .కాగా గురువారం బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు రత్నకుమారి కి ఫోన్ చేసి ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసాద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలానే వారి కుమారుడు శరత్ తో కూడా మాట్లాడి ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

## రేకుర్తిలో ఘనంగా సమ్మక్క జాతర

- ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం

**కరీంనగర్,ఫిబ్రవరి22((అక్షరం న్యూస్):**

కరీంనగర్ జిల్లా రేకుర్తిలో సమ్మక్క- సారలమ్మ జాతర ఘనంగా జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో కరీంనగర్ 4వ డివిజన్‌లో కార్పొరేటర్ సుజహత్ అలీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు కోళ్లు పంపిణీ చేశారు. మేడారం సమ్మక్క సారక్క జాతరలో సందర్భంగా డివిజన్ ప్రజలు క్షేమంగా సుఖ సంతోషాలతో ఉండాలని కార్మికుల మొక్కు చెల్లించేందుకు వీటిని పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలి పోతుందని కొన్ని రాజకీయ పార్టీలు ప్రగల్బాలు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సమ్మక్క సారక్క అండ మాకుందని.. తమ ప్రభుత్వాన్ని ఎవరూ టచ్ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. తమది ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వమని.. ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేలా కుట్ర చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేసి తారుతామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి 70 రోజులు కూడా కాలేదని.. అప్పుడే విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఏఓ అలివేణి



పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 22 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలంలో సాగు చేసిన వరి పంట ప్రస్తుతం పిలకవేసే దశలో ఉందని, ఈ దశలో ఆశించే చీడపీడల నివారణకు ఎకరాకు 10 కిలోల కార్ టాప్ హైడ్రోక్లోరైడ్, వేప నూనె క్లోరిపైరిపాస్ కాంబినేషన్ బాగా పనిచేస్తుందని పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారిని అలివేణి తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఏవో అలివేణి ఆకస్మిక తనిఖీ చేశారులి. ఈ సందర్భంగా ఏవో అలివేని మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని, పెస్టిసైడ్స్ కొనే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 22(అక్షరం న్యూస్):



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ పీఎస్ పరిధిలోని వడ్డెర కాలనీలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైంది. మరణించిన వ్యక్తి 45 నుండి 50 ఏళ్ల వయస్సు వరకు ఉంటాడని తెలిపాడు. మృతుడు తాపీ మేస్త్రి పనిచేసే వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని పోలీసులు కోరారు. ఈ మేరకు ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయిబాబు తెలిపారు.

## కుర్నవల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా కోటయ్య..



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతురాజు కోటయ్య ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ ట్రాన్స్కో ఏఈ సుందర్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా పోతురాజు కోటయ్య, సభ్యులుగా ఎక్కిరాల వెంకటేశ్వర్లు, ఐలూరి రామిరెడ్డి, కర్నాటి దుర్గ, ఇనపనూరి శ్రీనివాస రావులను ఎన్నుకొన్నారు.

ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎంపిక చేసిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకట కోటారెడ్డి, అన్నం వెంకటేశ్వర రెడ్డి, అన్నం కోటారెడ్డి, కట్ట దర్గయ్య, ఐలూరు లక్ష్మారెడ్డి, గంటల వెంకటా చారి, ఐలూరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడుల పంపిణీ

- హరిహర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి22/అక్షరం న్యూస్:-మండల పరిధిలో


గురువారం అయిజ పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల , బాలికల ఉన్నత పాఠశాల, ఉత్తనూర్ ఉన్నత పాఠశాల మరియు ఉప్పల్ ఉన్నత పాఠశాల ల్లోని పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మార్చిలో జరగబోయే ఫైనల్ ఎగ్జామ్స్ కు అవసరమైన పరీక్ష ప్యాడులను శ్రీ హరిహర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివ శంకర్, యాజమాన్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్, అధ్యాపకులు గోపాలకృష్ణ మరియు రమేష్ పాల్గొనడం జరిగింది.

# సిద్దిపేట అగ్నిప్రమాదంపై దర్యాప్తు

- వేగంగా పునరుద్ధరణ చర్యలు
- యధావిధిగా విద్యుత్ సరఫరా
- ఘటనాస్థలిని పరిశీలించిన మంత్రి పొన్నం







సిద్దిపేట,ఫిబ్రవరి22అక్షరం న్యూస్)

సిద్దిపేట సబ్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదంపై అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రైతులకు ఇబ్బందిలేకుండా వ్యవసాయానికి ఉదయం నుంచి కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. గురువారం ఉదయం ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. దురదృష్ట వశాత్తు పెద్ద ప్రమాదం జరిగిందన్నారు. మూడు రోజుల వరకు కరెంట్ రాదనుకు న్నాం ..కానీ వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యుత్ ఇచ్చామ న్నారు. సిద్దిపేట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో భారీ అగ్నిప్రమాదం జరిగిం ది. ఈ ప్రమాదంలో మంటలు భారీగా ఎగసిపడుతుం డటంతో సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. సబ్ స్టేషన్‌లో అగ్ని ప్రమాదం కారణంగా సిద్దిపేట పట్టణంతోపాటు పరిసర మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమిపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లకు కూడా మంటలు వ్యాపించడంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతో ప్రాణ నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హైదరాబాద్ నుంచి ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద ఘటనపై ఎమ్మెల్యే హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిని మంత్రి పొన్నం ప్రభాక్ సందర్శించారు. కారణానలు తెలుసుకున్నారు. అధికారులతో చర్చించి త్వరగా పునరుద్ధరణ చేపట్టాలన్నారు. సిద్దిపేటలోని 220 కేవీ సబ్ స్టేషన్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగలేదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సబ్‌స్టేన్‌లో అగ్ని ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. పీటీఆర్ పేలిపోవడం వల్లే సబ్ స్టేషన్‌లో ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. మూడు అగ్నిమాపక యంత్రాలతో మంటలు ఆర్పామన్నారు. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయని పేర్కొన్నారు. జరిగిన ప్రమాదంపై విచారణకు ఆదేశించామని మంత్రి చెప్పారు. కాగా, సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఉ న్న 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేష న్‌లో బుధవారం రాత్రి 7గంటల ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం చో టు చే సు కోవడంతో కరెంట్ సరఫరా నిలిచిపో యింది. ఈ ప్రమాదంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. సబ్‌స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు రేగాయి. దీంతో స్థానికులు భయ బ్రాంతులకు గురయ్యారు. ఈ ప్రమాదంలో కోట్లాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిసింది. విద్యుత్ ట్రిప్ కావడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే గతకొంతకాలంగా ప్రతిదానికి విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ తాజాగా ఈ ప్రమాదంపైనా విమర్శలకు దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి సబ్ స్టేషన్ల నిర్వహణ కూడా సరిగా రావడం లేదని బీఆర్ఎస్ విమర్శిస్తే.. గత ప్రభుత్వంలో చేపట్టిన నాసి రకం పనుల వల్లే ప్రమాదం జరిగిందని కాంగ్రెస్ ఎదురుదాడికి దిగింది. ఈ ఘటనకు రాజకీయం రంగు పులుముకుంది. విద్యుత్ సరఫరా నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ప్లాప్ అయ్యిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శించాయి. కాంగ్రెస్ ను ఓడించిన సిద్దిపేట ప్రజలను చీకట్లో మగ్గపెట్టి ఆ పార్టీ పగ తీర్చుకుంటోందంటూ హరీష్ రావు విమర్శలు గుప్పిస్తున్నారు. సిద్దిపేట పట్టణంతోపాటు 5 మండలలాకు సరఫరా నిలిచిపోయిందంటూ మండిపడుతున్నారు. దాదాపు మూడు గంటల పాటు సబ్ స్టేషన్ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. అక్కడి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి మాట్లాడిన హరీశ్ రావు తక్షణం హైదరాబాద్ నుంచి విచారణ బృందాలను పంపించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు సిద్దిపేటకు చేరుకున్న తర్వాత వాళ్లతో మాట్లాడిన హరీశ్ రావు ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం లోతుగా దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తక్షణం విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే అగ్ని ప్రమాదాలు అనుకోకుండా సంభవిస్తాయని వీటికి ఎవరూ కారకులు కారని కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడికి దిగింది. సబ్ స్టేషన్ లో అగ్నిప్రమాదానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏంటని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల విమర్శలను తిప్పికొట్టిన కాంగ్రెస్...రెండు నెలల క్రితం వరకు మీ పార్టీయే అధికారంలో ఉందని వారు ఎందుకు నిర్వహణ పట్టించుకోలేదని మండిపడింది. అగ్నిప్రమాదం జరిగిన ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ఇలాంటి చౌకబారు విమర్శలు ఏంటని మండిపడింది.

## నేడు మేడారం జాతరకు సిఎం రేవంత్

### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



హైదరాబాద్,ఫిబ్రవరి22(అక్షరం న్యూస్)

ఆసియాలో అతి పెద్ద గిరిజన కుంభమేళా మేడారం జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 23న శుక్రవారం వెళ్ళనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ఆయన వెళతారు. మేడారం జాతర బుధవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ జాతర ఈ నెల 24 వరకు కొనసాగుతోంది. రెండేళ్ళకొకసారి జరిగే ఈ జాతరకు రాష్ట్రం నుంచే గాకుండా వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ముఖ్యమంత్రి రాక సంధర్భంగా అధికారులు ఇప్పటికే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులతో పాటు విఐపీలు కూడా జాతరకు వస్తున్నందున అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

## హైదరాబాద్‌లో హిట్ అండ్ రన్

### వ్యక్తిని ఢీకొట్టి డాక్టర్ పరార్

హైదరాబాద్,ఫిబ్రవరి22అక్షరం న్యూస్)

రాష్ట్ర రాజధానిలో నిత్యం ఎక్కడో ఒక చోట హిట్ అండ్ రన్ ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా గురువారం తెల్లవారుజామున బొల్లారం పరిధిలో వేగంగా కారు నడుపుతూ వచ్చిన ఓ వైద్యుడు.. తోపుడుబండ్లపైకి దూసుకెళ్లాడు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న పలువురు స్థానికులు వెంటాడి కారును అడ్డగించి వైద్యుడిని పట్టుకున్నారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి నగరంలోని ఓ ఆస్పత్రికి చెందిన న్యూరోసర్జన్ అని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో సయ్యద్ పాషా అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. తన ఆస్పత్రిలోనే చికిత్స అందిస్తామని చెప్పి బాధితుడిని కారులో తీసుకెళ్లాడు. ఈ క్రమంలో అత్తాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పాషాను చేర్పించి అక్కడి నుంచి వైద్యుడు పరారయ్యాడు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని.. బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబసభ్యులు వాపోయారు.

## హామీలు అమలు చేయలేక చతికిల

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే

నల్గొండ,ఫిబ్రవరి22అక్షరం న్యూస్)

అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ నోటికొచ్చిన హామీలు ఇచ్చిందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు ఆ హామీలు నెరవేర్చలేక చతికిల పడిందన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం నానా యాతన పడుతోందన్నారు. వీటికి నిధులు ఎలా సమకూరుస్తారో..ఎప్పటినుంచి అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలన్నారు. నకిరేకల్‌లో జరిగిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా కాటేపల్లి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పగిలిన డ్యాములు కట్టి, ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు లాంటిదని.. కాంగ్రెస్ చిల్లుపడ్డ నోటు లాంటిదన్నారు. తెలంగాణలో బీజేపీ 11 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. 2028లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కాటేపల్లి జోస్యం చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 11 ఎంపీ స్థానాలు గెలుచుకుంటామని అన్నారు. రాజకీయ నాయకుల మాటలు చూసి రొచ్చు డైలాగులు అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఒకరిపై ఒకరు జోకులు వేసుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పగిలిన డ్యాములు కట్టి, ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను అమలు చేయలేకనే రాష్ట్రం అప్పులపాలు అయిందని చెబుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు లాంటిదన్నారు. మోడీ ప్రవేశపెట్టిన వికసిత భారత ద్వారా ఇతర దేశాల నుండి మన దేశానికి స్వదేశీయులు వస్తున్నారు

## భారీగా తరలివస్తున్న భక్తజనం

- గద్దెలవద్ద కంకణావనం ప్రతిష్ట
- స్వాగత కార్యక్రమంలో మంత్రి సీతక్క

ములుగు,ఫిబ్రవరి22అక్షరం న్యూస్)


మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కావడంతో భక్తులు పులకించి పోయారు. గద్దెల వద్దకు జనం భారీగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తున్న తరుణం ఆసన్నమైంది. మేడారంలో సమ్మక్క ఆగమన పూజలు ప్రారంభమయ్యాయి. గద్దెపై కంకవణాన్ని కోయపూజారులు ప్రతిష్టించారు. చిలకలగుట్ట నుంచి తెచ్చిన ప్రత్యేకజాతి వెదురు బొంగులే ఈ కంకవణాలు. చిలుకలగుట్ట నుంచి సమక్కను తీసుకువచ్చారు కుంకుమభరణి రూపంలో ఉన్న అమ్మవారిని కోయ పూజారులు మేడారంకు తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్టించారు. కాగా.. ఇప్పటికే సారమ్మలను ఆదివాసీ పూజారులు కొమ్మ బూరలు ఊదుతూ, డోలు వాయిద్యాలతో తీసుకువచ్చి మేడారంలోని గద్దెపై ప్రతిష్టించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా గద్దెలపై కొలువుదీరారు. చివరగా సమక్క రాకతో జాతరలో కీలక ఘట్టం పూర్తయ్యింది. సమక్క గద్దెపైకి రాడంతో భక్తుల కోలాహలం కూడా పెరిగింది. నాలుగు రోజుల పాటు జరిగే సారలమ్మ మహా జాతర కీలక ఘట్టానికి చేరిందని మంత్రి సీతక్క తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కోయ పూజారులు ఉపవాసం ఉండి పూజా కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి చిలకలగుట్టలో పూజలు ప్రారంభమవుతాయన్నారు. సమ్మక్క వచ్చే ముందు జిల్లా ఎస్పీ శబరీష్ రెండు రౌండ్లు కాల్పులు జరిపి సమ్మక్కకు స్వాగతం పలుకుతారన్నారు. కంకవణాల మధ్య ఉండే సమ్మక్కకు ఆమె వచ్చే ముందు నీడ ఏర్పాటు కోసం కంకవణం స్థాపన చేస్తామని తెలిపారు. ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటున్నామన్నారు. తల్లులకు ఘనస్వాగతం పలుకుతామని... ఘనంగా సాగనంపుతామని మంత్రి సీతక్క వెల్లడించారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం మహా జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తుండటంతో మేడారం భక్తజనసంద్రంగా మారింది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్ల గద్దెలను భక్తులు దర్శించుకుంటున్నారు. ఇసుకేస్తే రాలనంతగా మేడారం ప్రాంగణం జనంతో నిండిపోయింది. గద్దెల దగ్గర భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. మేడారం పరిసర ప్రాంతాలు గూడారాలతో పరుచుకున్నాయి.



మేడారం మహాజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మేడారం సమక్క -

## పాతబస్తీలో పర్యటించిన కమిషనర్

హైదరాబాద్,ఫిబ్రవరి22అక్షరం న్యూస్)



జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ గురువారం ఉదయం పాతబస్తీలో పర్యటించారు. యాకుత్పు రా, చార్మినార్‌లోని పలు అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. ఎంపీ అసదుద్దిన్ ఓవైసీ,ఎంఐఎం ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి పనులను రోనాల్డ్ రోస్ పరిశీలించారు. మొఘల్‌పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్, చార్మినార్, సర్దార్ మహల్, మల్టీ లెవెల్ పార్కింగ్, ముర్గి చౌక్, మీర్ ఆలమ్ మండిలను పరిశీలించారు. అలాగే ఎంపీ అసదోద్దిన్ తో కలిపి రంగాపూర్ నాలాను జీహెచ్ఎంసీ రోనాల్ట్ రోస్ పర్యవేక్షించారు.

## ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు

- కసరత్తు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం
- జైలు వార్డర్లకు మొదలైన శిక్షణ

హైదరాబాద్,ఫిబ్రవరి22అక్షరం న్యూస్)

లోక్‌సభ ఎన్నికల కంటే ముందే తెలంగాణలో కొలువుల జాతర ప్రారంభం కానుంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే అన్ని నోటిఫికేషన్‌లు విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. కొత్త నోటిఫికేషన్‌లకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పెద్ద ఎత్తున ఖాళీలను భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం యత్నిస్తోంది. వారం రోజుల్లో 11 వేల పోస్టులతో మెగా డీఎస్సీ (ఆ÷ూఅ) నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. మరోవైపు సింగరేణి లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. 474 పోస్టుల భర్తీకి సింగరేణి అధికారులు కసరత్తు మమ్మరం చేశారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సింగరేణి అధికారులు సమావేశం అయ్యారు. ఇప్పటికే 563 పోస్టులకు గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇకపోతే జైళ్ల శాఖలో కొత్తగా 136 మంది వార్డర్లు ఎంపికయ్యారు. గురువారం నుంచి చంచల్‌గూడ జైల్లో నూతన వార్డర్లకి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో 136 మంది వార్డర్లుగా ఎంపికయ్యారు. జైళ్ళ శాఖ ప్రధాన కార్యాలయానికి 85 మంది రిపోర్టు చేయగా.. వీరిలో ఏడుగురు మహిళా వార్డర్లు ఉన్నారు. వార్డర్లుగా ఎంపికైన వారికి ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందించిన విషయం తెలిసిందే. చంచల్‌గూడ జైలు ఆవరణలో వార్డర్లకి జైళ్ళ శాఖ డీజీ సౌమ్యామిశ్రా శిక్షణా కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.నూతన వార్డర్లందరికీ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా శుభాభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అనేది చిన్న విషయం కాదని తెలిపారు. సమాజంలో మీ సర్వీస్ ఇవ్వడానికి ముందుకు రావడం గర్వకారణమన్నారు. దేశంలో తెలంగాణ జైళ్ళ శాఖకు ఎంతో పేరు ఉందన్నారు. ఆ పేరును మరింత పెంపొందించడానికి అందరూ కూడా భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో అందరిని వజ్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. జైళ్ళకు వచ్చే ఖైదీలను కేవలం నేరస్తులుగానే కాకుండా మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజంలోకి పంపిస్తామన్నారు. ఖైదీలతో ఎక్కువగా గడిపేది వార్డర్లు మాత్రమే అని.. అందుకే వాళ్ళని మెంటల్గా, ఫిజికల్గా ఫిట్గా ఉండేందుకు శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌ల వార్డర్ల శిక్షణ చేసి పంపించామన్నారు. ఇప్పుడు మూడో బ్యాచ్ శిక్షణకు వచ్చిందన్నారు. ఈ శిక్షణ వార్డర్లకు అందరికీ పూర్తిస్థాయిలో ఉపకరిస్తుందని భావిస్తున్నామని జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడించారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- అందుకే చెరకు మద్దతు ధరలను పెంచాం
- రైతుల ఆందోళనపై తొలిసారి ప్రధాని మోడీ స్పందన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)

రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తొలిసారిగా స్పందించారు. కేంద్రం చెరకు పంటకు గిట్టుబాటు ధరను పెంచిన నేపథ్యంలో గురువారం ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ నేపథ్యంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడింది. చెరకు కొనుగోలు ధర పెంపునకు ఆమోదం లభించింది. దీంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని మోదీ పోస్టు చేశారు. బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ చెరకు గిట్టుబాటు ధరను పెంచింది. గతంతో పోలిస్తే క్వింటాల్‌కు రూ.25 పెంచింది.దీంతో మద్దతు ధర రూ.340కు చేరింది. 2023-24తో పోలిస్తే ఇది 8శాతం అధికం. ఈ సవరించిన ధర 2024 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో 'దిల్లీ చలో' ఆందోళనను తలపెట్టిన అన్నదాతలు ఈ నెల 13 నుంచి పంజాబ్-హరియాణా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీల వద్ద వేల సంఖ్యలో గుమిగూడి ఉన్న సంగతి తెలిసిందే. వారు దిల్లీ దిశగా తమ నిరసనను ఉద్ధృతం చేసేందుకు యత్నించారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా కేంద్రం, రైతుల సంఘాల మధ్య చర్చలు జరిగినప్పటికీ పురోగతి కన్పించలేదు. ఐదో రౌండ్ చర్చలకు రైతు నేతలను కేంద్రం ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర నిర్ణయం వెలువడింది.



ఇదిలావుంటే రైతుల ఆందోళనలకు చర్చలు ఒక్కటే పరిష్కారమని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్ అన్నారు. వారు ఈ దేశానికి అన్నదాతలని.. వారితో చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని స్పష్టం చేశారు. యూపీఏ పాలనతో పోలిస్తే.. మోదీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే రైతులకు ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించామని చెప్పారు. కేంద్ర కేబినెట్ బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైంది. అనంతరం అనురాగ్ ఠాకుర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అన్నదాతల ఆందోళనతో దిల్లీ సరిహద్దు ఉద్రిక్తంగా మారిన తరుణంలో ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం.ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ.. దేశీయంగా మాత్రం ఆ ప్రభావం రైతులపై లేకుండా చూశామని ఠాకుర్ తెలిపారు. ఎరువుల సబ్సిడీ కోసం ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. నానో యూరియా తీసుకొచ్చామన్నారు. యూపీఏ పదేళ్ల పాలనలో గోధుమ, వరి, నూనె గింజల మద్దతు ధర కోసం రూ.5.50 లక్షల కోట్లు వెచ్చించిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం అందుకోసం రూ.18.39 లక్షల కోట్లు కేటాయించిందని చెప్పారు. పప్పు ధాన్యాల కోసం యూపీఏ రూ.1,936 కోట్లు ఇస్తే.. మోదీ సర్కార్ దాన్ని రూ.55,000 కోట్లకు పెంచిందని ఉదహరించారు. పంటల బీమా పథకం కింద రైతులకు రూ.1.54 లక్షల కోట్లు అందించినట్లు తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. పంటలకు కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) సహా అన్ని అంశాలపై మరోసారి తమతో చర్చలకు రావాలని రైతులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఆహ్వానించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని వారికి విన్నవించారు. పంజాబ్, హరియాణా సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతుల డిమాండ్లపై విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# మేడారంలో భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు

- పరిసరాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య
- మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది

ములుగు,ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో గురువారం ఉదయం నుండి భక్తులు పోటెత్తారు. శ్రీ సమ్మక్క,సారలమ్మ దేవతలు గద్దెకు వచ్చిన సందర్భంగా అమ్మవార్లకి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు యంత్రాంగం, దేవదాయశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసి గద్దెల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి హెడ్ హెల్మెట్లు సమకూర్చారు. గద్దెల వద్ద భక్తులు సమర్పించే బంగారాన్ని వెంట వెంటనే తరలిస్తూ అమ్మవారి గద్దెలను శానీటేషన్ సిబ్బందిచే శుభ్రపరుస్తూన్నారు. బక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో గ్దదెల ప్రాంగణంలో సింగరేణి రెస్కూ టీం, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, దేవాదాయశాఖ, శానిటేషన్ సిబ్బంది, మూడు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తూన్నారు. మధ్యాహ్నం కేంద్ర పర్యటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి వస్తున్న సందర్భంగా అధికారులు అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసారు. మేడారం జాతర ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య వాచ్



టవర్‌పై నుండి అమ్మవారి గద్దెల వద్ద భక్తుల రద్దీని గమనిస్తూ వైర్‌లెస్ సెట్ల ద్వారా సంబంధిత సెక్టార్ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ద్వారా జాతరలో నిరంతరం గమనిస్తూ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భక్తుల రద్దీని క్రమబద్ధీకరించలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జాతర ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య, వెంట ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్, అధికారులు ఉన్నారు. ఇదిలావుంటే అమ్మవారికి మొక్కులు చెల్లించడానికి వస్తున్న కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను జిల్లా పాలన అధికారి ఇలా త్రిపాఠి సంబంధిత ధికారులతో కలిసి ఆయా ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్మవారి గద్దలు,తులాభారం,మీడియా పాయింట్ల వద్ద తీసుకోవాల్సిన చర్యల గురించి పోలీస్,దేవాదాయ శాఖ,ప్రోటోకాల్ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవారి గద్దెల ముఖద్వారం వద్ద దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎలక్ట్రిక్ మోటార్ బైకుల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# ఉద్రిక్తంగా కాంగ్రెస్ చలో సెక్రటేరియట్ పిలుపు

- ఎక్కడిక్కడే నేతల గృహనిర్బంధం చేసిన పోలీసులు
- పోలీసుల తీరుకు నిరసనగా ఆంధ్రరత్న భవన్‌లో షర్మిల దీక్ష
- మెగా డిఎస్సీ బదులు దగా డిఎస్సీ అంటూ మండిపాటు
- జగన్ పాలనా తీరుపై షర్మిల ఘాటు విమర్శలు

విజయవాడ,ఫిబ్రవరి22( అక్షరం న్యూస్)


కాంగ్రెస్ పార్టీ పిలుపుతో చేపట్టిన చలో సెక్రటేరియట్ ఉద్రిక్తంగా మారింది. పోలీసుల నిర్బంధం కారణంగా పిసిసి చీఫ్ ఆంధ్రరత్న భవన్ వద్ద బైఠాయించి నిరసనకు దిగారు. జగన్ ప్రభుత్వ దమనకాండను ఘాటుగా విమర్శించారు. ఏపీ ప్రభుత్వం దగా డీఎస్సీ కాదు మెగా డీఎస్సీ ప్రకటించాలన్న డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన 'ఛలో సెక్రటేరియట్' నిరసన గురువారం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతలను గృహ నిర్బంధం చేశారు. విజయవాడ ఆంధ్ర రత్న భవన్ లో షర్మిల ఉన్న చోటకు ఉదయం చేరుకుని బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆమెను ఆ భవన్ లోనే నిర్బంధించారు. ఆమె బయటకు రాకుండా భారీగా మోహరించారు. దీంతో పార్టీ అభిమానుల నినాదాలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్పటికే కాంగ్రెస్ నేతలు మస్తాన్ వలి, తులసిరెడ్డి, రుద్దరాజులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ షర్మిల సహా పలువురు నేతలు ఆంధ్ర రత్న కార్యాలయం వెలుపల ఆందోళనకు దిగారు. షర్మిల అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా.. పోలీసులు, కాంగ్రెస్ నేతల మధ్య స్వల్ప

తోపులాట జరిగింది. 'వైసీపీ నియంత పాలనలో మెగా డీఎస్సీని దగా డీఎస్సీ చేశారు. నిరుద్యోగులకు మద్దతుగా నిలబడితే అరెస్ట్ చేస్తున్నారు. 23 వేల పోస్టుల భర్తీ అని చెప్పి.. కేవలం 6 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చారని షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల గృహ నిర్బంధం, అరెస్టులపై షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వేలాదిగా వస్తున్న పార్టీ శ్రేణులను ఎందుకు ఆపుతున్నారు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు పార్టీ కార్యాలయంలోనే గడపాలా. నాకు ఈ పరిస్థితి రావడం మీకు అవమానం కాదా. అని ప్రశ్నించారు. మేము తీవ్ర వాదులమా.? సంఘ విద్రోహ శక్తులమా.? మమ్మల్ని ఆపాలని చూస్తున్నారంటే మీరు భయపడుతున్నట్లే. మీ అసమర్థతను కప్పి పుచ్చాలని చూస్తున్నారు. ఎన్ని ఆటంకాలు కలిగించిన నిరుద్యోగుల పక్షాన పోరాటం ఆగదని ఆమె ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

'ఛలో సెక్రటేరియట్' లో పాల్గొనేందుకు షర్మిల బుధవారం సాయంత్రమే విజయవాడ చేరుకుని పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ లోనే బస చేశారు. అయితే, ఆమె బాపులపాడు మండలం అంపాపురం లోని కేవీపీ రామచంద్రరావు నివాసంలో బస చేయాల్సి ఉండగా.. ముందస్తు అరెస్టుల నేపథ్యంలో ఆమె ఆంధ్రరత్న భవన్ లోనే ఉండిపోయారు. రాత్రి నుంచి పోలీసుల దమన కాండ కొనసాగుతోందని.. అక్రమంగా కేసులు పెడతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత గిడుగు రుద్రరాజు మండిపడ్డారు. పార్టీ కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఛలో సచివాలయం నిర్వహించిన తీరుతామని.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనే షర్మిల దీక్ష చేస్తారని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఆమె జగన్ పాలనపై నిప్పులు కురిపిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు పాలనతో జగన్ పాలనను పోల్చి మరీ ఏకి పారేస్తున్నారు. చంద్రబాబు పాలనతో పోలిస్తే జగన్ పాలన అత్యంత దారుణంగా ఉందని షర్మిల అన్నారు. ఉద్యోగాలు ఇవ్వడంలో కూడా చంద్రబాబు కన్నా జగన్ పాలన అధ్వానంగా ఉందన్నారు. సచివాలయాలు , కాంట్రాక్టు ఉద్యోగాలు లెక్కలు చూపి ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడానికి సిగ్గుండాలని షర్మిల ఫైర్ అయ్యారు. సీఎం జగన్, సకల శాఖ మంత్రి సజ్జల మాత్రం గొప్పలు చెబుతారన్నారు. ఉద్యోగ కల్పనపై వైసీపీ ప్రభుత్వం వైట్ పేపర్ విడుదల చేయాలన్నారు. మెగా డీఎస్సీ పేరుతో... దగా డీఎస్సీ కరెక్ట్ కాదన్నారు. ఉద్యోగాల కల్పన, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలన్నారు. ఛలో సెక్రటేరియట్‌కు తాము వెళతామన్నారు. శాంతియుత మార్గంలోనే సెక్రటేరియట్‌కు వెళతామని తెలిపారు. పోలీసులు కూడా తమకు ఉన్న హక్కులను కాపాడాలని షర్మిల పేర్కొన్నారు.

## ఆలయ కైంకర్యాల్లో ఎలాంటి మార్పులు లేవు

- రమణదీక్షితులు వ్యాఖ్యల్లో నిజం లేదు
- తిరుమల ప్రధాన అర్చకులువేణుగోపాల దీక్షితులు



తిరుమల,ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)

శ్రీవారి ఆలయంలో మార్పులు చేస్తున్నారంటూ మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రమణ దీక్షితులు పూర్తి అవాస్తవాలు మాట్లాడా రన్నారు. శ్రీవారి ఆలయంలో మార్పులు చేస్తున్నారంటూ అబద్దాలు చెప్పారన్నారు. ఆలయంలో 10 ఏళ్ల క్రితం అభివృద్ధి పనులు చేశారని.. ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా రమణ దీక్షితులు వ్యాఖ్యలు ఉన్నాయని విమర్శించారు. భక్తులు ఎవరు అవాస్తవాలను నమొద్దని కోరారు. ఆలయానికి రాకుండానే రమణ దీక్షితులు, ఆయన కొడుకు జీతం తీసుకుంటున్నారన్నారు. వీడియోలో ఉన్నది రమణదీక్షితులే అని.. ఈవో ధర్మారెడ్డిపై రమణ దీక్షితులు వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని చెప్పుకొచ్చారు. హిందువుని రమణ దీక్షితులు అన్యమతస్థుడుగా చిత్రీకరించడం బాధాకరమని వేణుగోపాల దీక్షితులు వ్యాఖ్యలు చేశారు. శ్రీవారి ఆలయ కైంకర్యాల అంశంలో అధికారులు, పాలకమండలి ప్రమేయం ఉండదని ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణశేషాచల దీక్షితులు స్పష్టం చేశారు. స్వామి కైంకర్యాల్లో ఎటువంటి మార్పులు లేదన్నారు. సకాలంలో కైంకర్యాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయంలో ఎటువంటి తప్పకాలు జరగడం లేదని చెప్పారు. భక్తులు ఎవరు రమణ దీక్షితులు వ్యాఖ్యలను నమొద్దని కృష్ణశేషాచల దీక్షితులు వినతి చేశారు.

## తిరుమలలో 24న గరుడసేవ

తిరుమల,ఫిబ్రవరి22అక్షరం న్యూస్)

తిరుమలలో ఈనెల 24వ తేదీన పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ప్రతి నెలా పౌర్ణమిరోజున శ్రీవారి ఆలయ నాలుగు మాడవీధుల్లో గరుడసేవను టీటీడీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శనివారం రాత్రి ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య సర్వాలంకార భూషితుడైన మలయప్పస్వామి గరుడునిపై కొలువుదీరి భక్తులకు దర్శనమివ్వనున్నారు. మాఘపౌర్ణమి కావడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## నిర్బంధం మధ్యే జర్నలిస్టుల చలో అనంత ర్యాలీ

- జర్నలిస్టులపై ఉద్దేశ్యపూర్వక దాడులు సహించం
- పత్రికా స్వేచ్ఛకోసం ఎందాకైనా పోరాడుతాం
- జర్నలిస్ట్ సంఘాల నేతల స్పష్టీకరణ

అనంతపురం,ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)

ఫోటో జర్నలిస్ట్‌పై దాడికి నిరసనగా గురువారం ఛలో అనంతకు ఎపియుడబ్ల్యుజె పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అణచివేత చర్యలు చేపట్టారు. ఎక్కడికక్కడ జర్నలిస్టులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయినప్పటికీ నిర్బంధాల మధ్యనే జర్నలిస్టులు ర్యాలీని చేపట్టారు. సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు జర్నలిస్టులు శాంతి ర్యాలీ నిర్వహించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడండి అంటూ ప్లకార్డులు ప్రదర్శించి, జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని నినాదాలు చేశారు. జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులు రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు ఐవి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయితే జర్నలిస్టులకు మేలు జరుగుతుందని తాము భావించామని కానీ మీడియా స్వేచ్ఛను హరిస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దేవాలయాలపై వార్తలు రాస్తున్నారంటూ జర్నలిస్టులపై కేసులు బనాయించారన్నారు. నాడు -నేడు పనులు పాఠశాలలో విద్యార్థుల ఇబ్బందులపై వార్తలు రాస్తే కేసులు పెట్టారన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టులపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారన్నారు. మీడియాను కంట్రోల్ చేసే వ్యూహంలో ఆమరావతి నుంచి బ్యాగులు పంపిస్తున్నారని ఆరోపించారు. భయభ్రాంతులకు గురి చేయడం కోసం దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మీడియాపై జరుగుతున్న దాడులపై దేశ వ్యాప్తంగా ఐక్య పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సాక్షి పత్రిక ఛానల్లోని జర్నలిస్టులకు కూడా స్వేచ్ఛ లేదని, జగన్ ఫోటో, వీడియో బాగా రాకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారని విమర్శలు గుప్పించారు. రిపోర్టర్ శ్రీకృష్ణపై జరిగిన దాడికి వ్యతిరేకంగా ప్రజా మద్దతును చూశామన్నారు. ముఖ్యమంత్రి ప్రోత్సాహంతోనే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. 'సిద్ధం' పేరుతో పత్రికలను తిట్టడంతోనే జర్నలిస్టులపై దాడులు చేశారన్నారు. మానవత్వం లేకుండా భయపెట్టి పాలన సాగిస్తున్నారన్నారు. పోలీసుల పరువును కాపాడాల్సిన బాధ్యత డిజిపిదే అని.. ఇంత ఘటన జరిగితే డిజిపి ఒక్క మాట మాట్లాడడం లేదన్నారు. మీడియాపై దాడి జరిగితే హత్యాయత్నం కేసులు బనాయించాలని అన్నారు. జర్నలిస్టులకు క్షమాపణ చెప్పకపోతే తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామని ఐవి.సుబ్బారావు హెచ్చరించారు. ప్యాలెస్‌ను చుట్టూముట్టే వరకు తీసుకురావొద్దని... ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో అలాగే చూపిస్తామంటూ ఐవీ సుబ్బారావు హెచ్చరించారు.

## జగన్‌కు పోయేకాలం వచ్చింది: తులసిరెడ్డి

అమరావతి,ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీని చూసి జగన్ సర్కార్ భయపడుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత తులసి రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వానికి పోయేకాలం వచ్చిందని తెలిపారు. వినాశకాలే విపరీత బుద్ధి అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత నిరాశతో ఉందన్నారు. వైఎస్ షర్మిల నాయకత్వంలో అహింస మార్గంలో తాము చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చామన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఇలాంటి నిబంధనలు పెట్టలేదని తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో యువత మిమ్మల్ని చిత్తు చిత్తుగా ఓడిస్తుందన్నారు. తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ (ఆ÷ూఅ) వేస్తామని.. నిరుద్యోగులకు ఉపాధి కలిగించి వారిని ఆదుకుంటామన్నారు.

# మహేశ్ బాబుకు కొత్తగా మేకోవర్

• కొత్త సినిమా షూట్‌తో రాజమౌళి ఆంక్షలు

హైదరాబాద్‌ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)







కొత్త సినిమా కోసం మహేశ్ బాబును కొతత్గా చూపాలని స్టార్ డైరెక్టర్ రాజమౌళి యోచిస్తున్నారు. అందుకోసం మహేశ్ బాబును కేవలం షూటింగ్‌కే పరిమితం చేయాలని, బయటకనపకుండా చూడాలిన అనుకుంటున్నాడట. అందుకే అతను ఇక పబ్లిక్ గా కనిపించరాదని ఆంక్షలు పెట్టారని టాక్ నడుస్తోంది. మహేష్ బాబు ఎలాంటి ఈవెంట్స్ కు కానీ, మూవీ ఫంక్షన్స్ కు హాజరుకా కూడదని ఆదేశాలు జారీ చేశారట. ఇప్పుడు ఇదే న్యూస్ టాలీవుడ్ లో చక్కర్లు కొడుతుంది. ఇకపై మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించకూడదని ఎస్ఎస్ రాజమౌళి చెప్పినట్లు టాక్ వినిపిస్తుంది. మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్స్ లో సినిమా రాబోతున్న విషయం తెలిసిందే.. ఈ సినిమా కోసం మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా పాత్ర కోసం మహేష్ బాబు గెటప్ మార్చనున్నారు. అలాగే బాడీ బిల్డింగ్ కూడా చేయబోతున్నాడు. ఆయన కొత్త గెటప్ ఎలా ఉంటుందో జనాలకు తెలియ కూడదు. అందుకే మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించవద్దని రాజమౌళి రూల్ పెట్టారని టాక్. మిగతా దర్శకులతో పోలిస్తే రాజమౌళి వర్క్ స్టైల్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. జక్కన్న సినిమాలు తీయడానికి చాలా సమయం తీసుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే హీరోల లుక్స్ ను కూడా మార్చేస్తుంటారు ఇప్పుడు మహేష్ బాబు లుక్ ను కూడా మారుస్తున్నారట దర్శకుడు రాజమౌళి. అందుకు తగ్గట్టుగానే మహేష్ బాబు విదేశాలకు వెళ్లి మరీ శిక్షణ పొందుతున్నాడు. మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా హిట్ అయినా కూడా అది మహేష్ బాబు అభిమానులకు ఆశించిన స్థాయిలో కిక్ ఇవ్వలేకపోయింది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే బి÷-గగెస్ట్ మూవీగా నిలవనుంది. రాజమౌళి ఈసారి తన టెక్నికల్ టీమ్ లో కొన్ని మార్పులు చేయనున్నాడని అంటున్నారు. దాంతో సినీవర్గాల్లో క్యూరియాసిటీ మరింత పెరిగింది.

## ఎన్టీఆర్‌తో నటించాలని ఉందన్న శ్రీశాంత్

హైదరాబాద్‌ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)



సినిమాతో యంగ్ టైగర్ ఎన్టీఆర్ క్రేజ్ పాన్ ఇండియా స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. రాజమౌళి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కొమరం భీంగా అద్భుత నటన కనబర్చి గ్లోబల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నాడు విదేశాల్లోనూ ఎన్టీఆర్ కి భారీ స్థాయిలో అభిమానులు ఉన్నారు. ఇక ఎన్టీఆర్ ఫ్యాన్స్ జాబితాలో క్రికెటర్స్ కూడా ఉన్నారు. తాజాగా మరో క్రికెటర్ అయితే ఏకంగా ఎన్టీఆర్ తో నటించాలని ఉందంటూ తన మనసులో కోరికను బయటపెట్టాడు. టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్ తాజా ఇంటర్వ్యూలో జూనియర్ ఎన్టీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తారక్ పై తనకున్న అభిమానాన్ని చూపుతూ తాజా ఇంటర్వ్యూలో శ్రీశాంత్ చేసిన కామెంట్స్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. ఈ మేరకు శ్రీశాంత్ మాట్లాడుతూ..' ఎప్పటికైనా ఎన్టీఆర్ తో నటించాలని ఉంది. ఎన్టీఆర్ నటన అంటే నాకు చాలా ఇష్టం. ఆయన డాన్స్ కి నేను పెద్ద ఫ్యాన్ ని. గతంలో ఒకసారి నేను ఎన్టీఆర్ ని కలిసాను. ఆ సమయంలో ఆయనతో మాట్లాడాను.



మీరు బాగా డాన్స్ చేస్తారు అని చెప్పాను. దానికి ఆయన థాంక్స్ చెప్పడంతో పాటు సరదాగా ÷÷-లయింగ్ కిస్ కూడా ఇచ్చారు. ఎన్టీఆర్ ని చూస్తే ఎంతో మోటివేట్ గా ఉంటుంది. నేను ఎన్టీఆర్ ని కలిసిన ఈవెంట్లో అల్లు అర్జున్ కూడా ఉన్నారు' అంటూ చెప్పుకొచ్చాడు. ఒకప్పుడు ఇండియన్ బెస్ట్ బౌలర్స్ లో ఒకరిగా పేరు తెచ్చుకున్న శ్రీశాంత్ క్రికెట్ నుంచి రిటైర్డ్ అయిన తర్వాత 2017లో సినీ ఆరంగేట్రం చేశాడు. 'అక్సర్ 2' సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత కొన్ని సౌత్ సినిమాల్లో నటించాడు. చివరగా 'కాతువాకుల రెండు కాదల్' సినిమాలో కనిపించాడు. ప్రస్తుతం బాలీవుడ్ తో పాటు కొన్ని సౌత్ సినిమాల్లో నటిస్తున్నాడు.




## విడుదలకు సి202 హారర్ చిత్రం రెడీ

హైదరాబాద్‌ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)

మైటీ ఒక్ పిక్చర్స్ పతాకం పై తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'సి 202'. మున్నా కాశి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ హర్రర్ థ్రిల్లర్ చిత్రానికి మనోహరి కె ఎ నిర్మాత. పూర్తి సినిమా రాత్రిపూట చిత్రీకరించబడిన ఈ సినిమా.. ప్రస్తుతం షూటింగ్ అంతా పూర్తి చేసుకుని నిర్మాణాంతర కార్యక్రమాలలో బిజీగా ఉంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ విశేషం ఏమిటంటే.. ఒక్క డైలాగ్ కూడా లేకుండా ముఖ్య తారాగణాన్ని చూపిస్తూ.. కేవలం సౌండ్ ఎఫెక్ట్స్‌తో ఉండటం. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉండటమే కాకుండా.. సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. ట్రైలర్ విడుదల సందర్భంగా దర్శకుడు, హీరో అయిన మున్నా కాశి మాట్లాడుతూ.. 'సి 202' ఒక వైవిధ్యమైన కథతో తెరకెక్కించాం. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ చూస్తే అందరికీ అది అర్థమవుతుంది. ఒక డైలాగ్ కూడా లేకుండా క్యారెక్టర్‌లను చూపిస్తూ సౌండ్ ఎఫెక్ట్స్‌తో.. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సినిమాపై ఇంట్రస్ట్ కలిగించేలా ట్రైలర్‌ని కట్ చేశాం. ఈ ట్రైలర్‌ని 'సౌండ్ ఆఫ్ సి 202' అని పిలుచుకుంటున్నాము. ఈ ట్రైలర్‌ని మంచి సౌండ్ సిస్టమ్‌తో చూడండి, ఖచ్చితంగా సినిమా చూడాలనే ఆసక్తి కలుగుతుంది. సినిమా విషయానికి వస్తే.. 'సి 202' చిత్రం ఆద్యంతం రాత్రిపూట చిత్రీకరించబడింది. కథ, స్క్రీన్‌ప్లే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఈ సినిమాను అద్భుతమైన సస్పెన్స్, భయపడే హారర్ సన్నివేశాలతో.. మంచి థ్రిల్లింగ్ ఎపిసోడ్స్‌తో చిత్రీకరించాము. షూటింగ్ అంతా పూర్తయింది. ప్రస్తుతానికి రామానాయుడు స్టూడియోస్‌లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సాంకేతికంగా మేము హై-ఎండ్ కెమెరాలను మరియు మంచి లైటింగ్ పరికరాలను ఉపయోగించాము. ఈ సినిమాలో తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ వంటి సీనియర్ నటులు ప్రధాన పాత్రలు పోషించారు. వీరంతా ఇప్పటి వరకు చేయని పాత్రలో నటించి ప్రేక్షకులను థ్రిల్ చేయబోతున్నారు. ఈ చిత్రంలో 21 నిమిషాల పాటు గ్రాఫిక్స్ ఉంటాయి. అవన్నీ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తాయి.. త్వరలోనే చిత్ర విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## శ్రీవిష్ణు కొత్త చిత్రం ఓం భీమ్ బుష్

హైదరాబాద్‌ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)




యంగ్ హీరో, కథల విషయంలో ఆచితూచి అడుగేసే శ్రీవిష్ణు సరికొత్త మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. గత సంవత్సరం 'సామజవరగమన' చిత్రంతో విజయం అందుకున్న ఆయన మరో హిలేరియస్ కామెడీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు. 'బోచేవారెవరురా' చిత్రం తర్వాత శ్రీవిష్ణు , ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ మరోసారి కలిసి నటించడం విశేషం. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల్లో యు.వి. క్రియేషన్స్ బ్యానర్‌పై ఓ చిత్రం రూపొందుతోంది. హర్ష కొనుగంటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు 'ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికర టైటిల్ ఖరారు చేశారు. 'నో లాజిక్.. ఓన్లీ మ్యాజిక్' అనే క్యాప్షన్ ఇచ్చారు. తాజాగా ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఓం భీమ్ బుష్ పేరు వినగానే ఏదో మంత్రం చదివినట్లు అనిపిస్తోంది. పోస్టర్ చూస్తే శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ వ్యోమగాముల పాత్రలు పోషించినట్లు తెలుస్తోంది. బ్రోచేవారెవరురా సినిమాతో హిట్ కొట్టిన ఈ ముగ్గురు మరోసారి నవ్వించడానికి రెడీ అవుతున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 22న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## డిఫరెంట్‌గా గీతాంజలి మళ్లీ వచ్చేసింది

శ్మశానంలో టీజర్ లాంచ్ కార్యక్రమం

హైదరాబాద్‌ఫిబ్రవరి22 అక్షరం న్యూస్)



ఈమధ్య సినిమాల ప్రచారాలు కొంచెం విచిత్ర ధోరణి లోనే వెళుతున్నాయని చెప్పుకోవ చ్చు. 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా చిత్ర నిర్వాహకులు కూడా వైవిధ్యంగా ఉండటం కోసమని ఏకంగా శ్మశానవాటికలోనే తమ సినిమా టీజర్ లాంచ్ చేస్తున్నామని అధికారికంగా ప్రకటించారు. ఈ శనివారం రాత్రి 7 గంటలకు బేగంపేట్ స్మశాన వాటికలో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' టీజర్ లాంచ్ చేస్తున్నాం అని ఆ చిత్ర పీఆర్ మీడియా వాళ్ళకి మెసేజ్ లు పంపాడు. ఈ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా ఇంతకు ముందు విడుదలై ఘన విజయం సాధించిన 'గీతాంజలి' కి సీక్వెల్ గా వస్తోంది. ఇందులో అంజలి ప్రధానపాత్రలో నటించింది. శివ తుర్లపాటి దీనికి దర్శకుడు, కోన వెంకట్ కథని సమకూర్చారు, ఈ సినిమా నిర్మాణంలో కూడా భాగం అయ్యారు. ఇంకా ఇందులో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, సత్య, షకలక శంకర్, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇంకా చాలామంది నటీనటులు నటించారు. ఈ సినిమా నటి అంజలికి 50వ సినిమా కావటం ఆసక్తికరం. ఈసారి ప్రచారాలు వినూత్నంగా ఉండాలని చిత్ర నిర్వాహకులు అనుకు న్నారేమో, అందుకని ఈ చిత్ర ప్రచార చిత్రాలు బేగంపేట లోని స్మశానవాటికలో చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. సినిమా నేపథ్యం హర్రర్ అవటం, ఇందులో దెయ్యాలు, ఆత్మలు లాంటివి ఉండటం మూలాన, స్మశానంలో ప్రచారం చెయ్యాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది.

# జాతరలో పారిశుద్ధ్య పనులు భేష్..



- 11 క్లస్టర్లుగా 90 మంది సిబ్బందితో పారిశుధ్య నిర్వహణ
- పారిశుద్ధ్య కార్మికులను కండువాతో సన్మానించిన మంత్రి పొన్నం

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 22 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని సమ్మక్క- సారలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 21 నుండి 24 వరకు సమ్మక్క- సారలమ్మ జాతర జరుగుతున్న నేపథ్యంలో ముల్కనూర్ లోని జాతర పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జాతర పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంలో ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. జాతరలో సుమారు 90 మంది పారిశుధ్య సిబ్బందితో,11 క్లస్టర్లుగా విభజించి ప్రతిరోజు సేవలు అందిస్తున్నారు. జాతరలో ఎక్కడ చెత్తా,చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచడంపై భక్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతరలో భక్తులకు త్రాగునీటి కోసం ఆరు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. గురువారం ముల్కనూర్ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పారిశుధ్య కార్మికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను కండువాతో సన్మానించారు.

### పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం..



ముల్కనూర్ సమ్మక్క-సారలమ్మ జాతరలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. మల్టీపర్పస్ వర్కర్లు, పారిశుధ్య సిబ్బందితో కలిసికట్టుగా జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా గ్రామపంచాయతీ తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము.

- జంగం పూర్ణచందర్, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 21/ అక్షరం న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (పీజీ విభాగంలో) మాతృ బాషా వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ ఆధ్వర్యంలో మాతృ బాషా యొక్క ప్రాముఖ్యత గురించి అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యాధులు వారి మాతృ బాషలు అయినా తెలుగు, బంజారా, కోయ, ఉర్దూ, వివిధ బాషాలా యొక్క గొప్ప తనం గురించి ప్రసంగించారు. జానపద నూత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగా అధిపతి రాంబాబు మరియు అధ్యాపకులు జాయ్ కిరణ్, వెంకటరమణ, వీరన్న, మరియు కళాశాల అధ్యపాక బృందం పాల్గొన్నారు.

## సిపిఐఎం సీనియర్ సభ్యులు జానయ్య మృతి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 22/ అక్షరం న్యూస్ :** సిపిఐఎం సీనియర్ సభ్యులు పారెల్లి జానయ్య అనారోగ్యంతో గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో పట్టణం లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. 2006 సంవత్సరం నుండి భద్రాచలం సిపిఎం పార్టీ సభ్యుడిగా కొనసాగుతున్న జానయ్య పార్టీ పట్ల అంకితభావంతో పనిచేశారు. జానయ్యకు నలుగురు సంతానం కాగా పెద్ద కుమారుడు పాల్వంచలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. ద్వితీయ కుమారుడు నవతెలంగాణ భద్రాచలం డివిజన్ ఇన్చార్జిగా సిపిఐ ఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. కానీ ఇద్దరు కుమార్తెలు కూడా పార్టీ సభ్యులుగా మహిళా సంఘం క్రియాశీల సభ్యులుగా పనిచేస్తున్నారు. జానయ్య మృతి పట్ల సిపిఐఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ విచారణ వ్యక్తం చేశారు. సిపిఐఎం సీనియర్ నాయకుడు జయశంకర్ రావు పట్టణ కార్యదర్శి బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావులు జానయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## తల్లాడ తహాశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జేసీ మధుసూదన్ నాయక్..



- పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తిచేయాలి..

**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్):** తల్లాడ తహాశీల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆయన రికార్డులను పరిశీలించి, తహాశీల్దారు రవికుమార్ తో మాట్లాడారు. అనంతరం జేసి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ధరణితో పాటు ఇతర సర్టిఫికెట్లు, భూములకు సంబంధించిన సమస్యలను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహాశీల్దార్ రవికుమార్, ఆర్ ఐలు శ్రీనివాసచారి, భాస్కర్, అధికారులు ఉన్నారు.

## పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఫిబ్రవరి 22:** సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఔట్ సోర్సింగ్ ద్వారా విధులు నిర్వహిస్తున్న పనివారికి పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమశాఖ సంఘం ఔట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట్ల వీరన్న కోరారు. గురువారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నాలుగు మాసంల, ఈ సంవత్సరం జనవరి మాసం వేతనాలు ఇంతవరకు చెల్లించలేదని, తద్వారా సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే కార్మికులు అనేక సమస్యలో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం పెండింగ్ వేతనాలను కాంట్రాక్టర్ తమ ఖాతాలో దమ చేసుకొని ఇంతవరకు కార్మికులకు వేతనాలు చెల్లించాలని, దీనిపై అధికారులు విచారణ జరిపించి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్షురాలు బండి వసంత, కుక్క ముడి నాగరాజు తదితరులు ఉన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న శాసన సభ్యులు



**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 22, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం శ్రీ సమ్మక్క, సారలమ్మ దేవతలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ముస్త్యాల రవీందర్ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వరను దర్శించుకున్న పుష్పగిరి పీఠాధిపతులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి22/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను గురువారం నా కడప జిల్లా పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి స్వాములు అమ్మవారి స్వామివారి ఆలయాలను దర్శించుకున్నారు. అంతకుముందు పీఠాధిపతికి ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఈవో పురేందర్ కుమార్లు ఆలయ ప్రధాన అర్చకుడు డిండిగల్ ఆనంద్ శర్మ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .రాత్రి ముందుగా జోగులాంబ దేవి అమ్మవారి కి పిఠాధిపతి ప్రత్యేకంగా హారతినిచ్చి భక్తులకు హారతిని అందుకునే విధంగా పూజలు నిర్వహించారు. స్వయంగా పిఠాధిపతి జోగులాంబ అమ్మవారికి మహా మంగళహారతిని ఇస్తుండడంతో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పిఠాధిపతి ఇచ్చే హారతిని ఒక పుణ్యం గా భావించి హారతి పూజలో భక్తులు పాల్గొన్నారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి మహా మంగళ హారతి అనంతరం జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం గురించి భక్తులకు పుష్పగిరి పిఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి స్వాములు భక్తులకు అమ్మవారి ఆలయంలో చక్కగా వివరించారు. 18 శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీలోని ఈ ప్రాంతంలో ఈ పుణ్యక్షేత్రంలో వెలసి ఉండడం ఇక్కడి ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యఫలమేనని అన్నారు. ప్రతిభక్తుడు జోగులాంబ అమ్మవారిని బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుంటే ఎంతో పుణ్యా పొలం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు వెంకటనారాయణ రెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి ఔదార్యం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 22/ అక్షరం న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాలు విరిగిన లేగ దూడకి గత పది రోజులుగా ప్రముఖ సంఘ సేవకులు లయన్ శ్రీ గాదె మాధవరెడ్డి తన ఇంట్లో ఆశ్రయం కల్పించి వైద్యం కూడా అందిస్తూ తన మానవత్వాన్ని చాటి చెప్పారు. దూడ తల్లి అయిన గోమాతకి కూడా ఆశ్రయం కల్పించడం హర్షనీయం. శ్రీ గాదె మాధవరెడ్డి గాయపడిన దూడకి వైద్యం అందించడం చాలా అభినందనీయం అని ప్రజలు అన్నారు. గోమాతలను, వాటి సంతతిని మన భద్రాచలం పట్టణంలోని రోడ్లపైన విడిచిపెట్టడం చాలా బాధాకరమని, గాయపడిన మూగజీవులను చూసినప్పుడు తన మనసు కలచివేసిందని మాధవరెడ్డి అన్నారు. పశువుల యజమానులు తక్షణమే స్పందించి వాటిని వారి వారి ఇళ్లలో పెట్టుకోవాలని, రోడ్లపై సంచరించే పశువులను సంబందిత అధికారులు వెంటనే గోశాలకి సురక్షితంగా తరలించాలని, పశువులని రోడ్లపై విడిచిపెట్టే వాటి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, భవిష్యత్ లో ఇలా ఎవరు పశువులని రోడ్లపై విడిచిపెట్టకుండా చూడాలని మాధవరెడ్డి డిమాండ్ చేసారు....

## దళితులపై వివక్ష చూపుతున్న ఆర్ఎఫ్‌సిఎల్ ఏజీఎం అధికారి




- డిపిఈ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అధికారిని సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోని బదిలి చేయాలి.
- సివిల్ ఎజీఎం అధికారి పై సెంట్రల్ విజిలెన్స్ విచారణ చేయాలి.
- మద్దెల దినేష్

**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 22/ అక్షరం న్యూస్:** అర్ ఎఫ్ సి ఎల్ లో దళిత కార్మికుల పట్ల వివక్ష చూపుతున్న సివిల్ ఏజిఎం అధికారి విఠల్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి నియంతల వ్యవహరిస్తున్నరని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైసెస్ డి పి ఈ గైడ్ లైన్స్ ప్రకారం డిప్యుటేషన్ 5 సంవత్సరాల కన్న ఎక్కువ ఉండకూడదు అని దానికి విరుద్ధంగ 8 సంవత్సరాల నుండి ఆర్ ఎఫ్ సి ఎల్ లోనే పనిచేస్తూ ఇక్కడే తిష్టా వేసి కాంట్రాక్టర్లకుతో కుమ్మక్కై తాను ఇష్టానుసారంగా తాను చెప్పిందే వేదం అన్నట్లు ప్రవర్తిస్తు ఇటీవల సివిల్ ఎజిఎం విఠల్ కి ఉత్తరప్రదేశ్ బదిలి అయినపట్టుకి 30 నుండి 40 లక్షల రూపాయలు ఖర్చు చేసుకొని ఐక్కడే వుంటున్నరంటే ఆర్ ఎఫ్ సి ఎల్ నుండి వారికి ఏ విధంగా అర్థికవనరలు వస్తున్నాయి అర్థమైతుందన్నరు. ఎజిఎం సివిల్ ప్రాజెక్ట్ ఫేస్ - 2 లోని కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాణ్యత లేని పరికరాలను, మేటిర్యల్ ఏర్పాటు చేస్తేనే దాని వల్లనే తరుచుగా ప్లాంట్ షాట్ డౌన్ అవుతుందన్నారు. కావున ఇలాంటి అధికారి ని వెంటనే బదిలి చేయాకుండ స్థానికంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటి అని అర్ ఎఫ్ సి ఎల్ (సిఇఓ) అలోక్ సింగ్ ని ప్రశ్నిస్తున్నం అన్నారు. ఇకపోతే ఇదే ఎజీం సివిల్ ఫ్యాక్టరీలో దళితులు అంటేనే ఓర్వలేని దళిత ద్రోహి అని దళితుల పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, కావలుసు కొని ఇటీవల కొంతమంది దళితులను వారు చేస్తున్న పనులనుండి తొలిగించి వారికి నచ్చిన వాళ్ళను పనులకు తీసుకోవడం జరుగుతుందని, లోకల్ వారిని తీసుకోకుండా బైటి వారిని తిసుకరావడం ఎంటి అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. (డిపిఈ) నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఎజిం సివిల్ విఠల్ ఆస్తుల పై సమగ్ర విచారణ చేయాలని ఎం ఓ పి ఎన్ జి మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ నాచరల్ గ్యాస్, %డ% అర్ ఎఫ్ సి ఎల్ ఛైర్మెన్ ఈ ఐ ఎల్ ఛైర్మెన్ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సి వి సి ఫిర్యాదు చేస్తామని మద్దెల దినేష్ హెచ్చరించారు. ఇలాంటి అధికారి వల్ల ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ కు తరుచూ షట్ డౌన్ కావడం వల్ల ఉత్పత్తి నష్టం జరగుతుందని కావున సివిల్ ఏజీం విఠల్ అధికారి పై కఠిన చర్యలు తీసుకోని బదిలి చేయాలని డిమాండ్ చేశారు. దళితులను కించపరుస్తున్నందుకు అయిన పై ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని దినేష్ హెచ్చరించారు.

## ప్రోటోకాల్ పాటించని మేయర్ కమిషనర్



- కార్పొరేటర్ ముద్దం రాము

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 22/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరి నేటికి సుమారు 2 నెలల కాలం పూర్తి కావడం జరుగుతుందని ఇప్పటి వరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటో మేయర్ చాంబర్ లో కానీ కమీషనర్ చాంబర్ లో కానీ పెట్టిన ఆనవాలు లేవని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ముద్దం రాము అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోటో తో పాటు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఫోటో కూడా ఉండేవి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు అయినప్పటికీ రాష్ట్రా ముఖ్యమంత్రి ఫోటో పెట్టకపోవడం వివక్షతకు దారి తీస్తుంది. నగర పాలక సంస్థ మేయర్ గా బిఆర్ఎస్ పార్టీ మేయర్ ఉన్నందున కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం ఇష్టం లేదు అనే అనుమానాలు వ్యక్తం చేశారు. నగర పాలక సంస్థ మొదటి వ్యక్తి గా చెప్పుకుంటున్న మేయర్ కి, కానీ నగర పాలక సంస్థ అడ్మినిస్ట్రేషన్ హెడ్ అయినటువంటి కమీషనర్ ఆఫీస్ లో చేపట్టవలసిన ప్రోటోకాల్ పాటించకుండా చోద్యం చూస్తున్నారు . ఈ విషయం పై రేపు జరగబోయే సాధారణ సమావేశంలో ప్రజల తరపున మరియు కాంగ్రెస్ పార్టీ తరుపున కమీషనర్ మరియు మేయర్ లను నిలదీస్తామన హెచ్చరించడం జరిగింది.

## రైతును బలి తీసుకున్న పాపం కేంద్రానిదే..

- సిపిఐ నాయకులు బత్తిని సీతారాములు



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 22 /అక్షరం న్యూస్ :** తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు కాల్పులు జరిపి ఓరైతుని బలి తీసుకున్నారని దారేడు మాజీ సర్పంచ్ సిపిఐ నాయకులు బత్తిని సీతారాములు ఆరోపించారు. నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని అన్నారు.

## కూసుమంచిలో మోడీ దిష్టిబొమ్మ దహనం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 22 / అక్షరం న్యూస్:** రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగించి ఢిల్లీలో రైతులపై కాల్పులు జరిపి పంజాబ్ రైతు మరణానికి కారణమైన మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా గురువారం కూసుమంచి మండల కేంద్రంలో సిపిఎం సిపిఐ తెలుగుదేశం న్యూ డెమోక్రసీ ప్రజా పంథ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో పోరాడుతున్న రైతులపై పోలీసులు కాల్పులు జరపడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి గంగాధర్ మాతంగి రామస్వామి గుండె పొంగు మల్లేష్ ఎల్లయ్య రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో తెలంగాణ ముందు: మంత్రి తుమ్మల



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 22/ అక్షరం న్యూస్:** వ్యవసాయ రంగంలో తెలంగాణ ముందు ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తల్లాడమండలంలోని అన్నవారుగూడెం గ్రామంలో గురువారం భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయనతో పాటు సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్టా రాగమయి వైరా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ భద్రాద్రి కోల్డ్ స్టోరేజ్ ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ 19 కోట్ల రూపాయలతో చావా శ్రీనివాసరావు తల్లాడ మండలం ఏర్పాటుచేసిన కోల్డ్ స్టోరేజ్ తెలంగాణ లోనే అతిపెద్దది కావడం విశేషం అన్నారు. రైతు గిట్టుబాటు ధర లేనప్పుడు కోల్డ్ స్టోరేజ్ లాంటి సౌకర్యాలను వినియోగించుకొని గిట్టుబాటు ధర వచ్చినప్పుడు అమ్ముకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు పక్క రాష్ట్రాల నుంచి లాభదాకమైన పంటలు ఎలా పండించాలని నేర్చుకొని అలాంటి పంటల ద్వారా ఎక్కువ రాబడి పొందే విధంగా రైతులు నేర్చుకోవాలని కోరారు. కరోనా టైంలో అని రంగాలు స్తంభించిపోయిన వ్యవసాయ రంగం మాత్రం ఆగలేదని అన్నారు. తాను వ్యవసాయ కుటుంబంలో పుట్టిన వాడిని కాబట్టి నాకు రైతులు పడే కష్టం గురించి తెలుసా అని అన్నారు భద్రాద్రి రామయ్య దయవల్ల వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టటం నా తల్లిదండ్రులు చేసుకున్న పుణ్యమని పేర్కొన్నారు అమెరికాలో చదువుకుని ఉద్యోగం చేస్తున్న యువత ఇప్పుడు వారి సొంత రాష్ట్రాలకు వచ్చి వ్యవసాయ రంగంపై మక్కువ చూపిస్తున్నారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు తేవడమే తమ ధ్యేయమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ పంటను ప్రోత్సహించేందుకు అధికారులు రైతులు అన్ని విధాలా సహకరించాలని కోరారు. జిల్లాలో పామాయిల్ విత్తనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ హనుమంత్ రెడ్డి కోల్డ్ స్టోరీ యజమాని చావా శ్రీనివాసరావు నల్లమల వెంకటేశ్వరరావు రైతులు అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో బీఆర్ఎస్‌కి షాక్..

- మంత్రి తుమ్మల సమక్షంలో ఐదుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిక
- ప్రజల ఆత్మగౌరాన్ని కాపాడే విధంగా పనిచేస్తాను



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 22/ అక్షరం న్యూస్ :** ఖమ్మం కార్పొరేషన్ లో బీఆర్ఎస్ కు షాక్ తగిలింది. గురువారం మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఖమ్మం నగర 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ 44 డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ 39 డివిజన్ కార్పొరేటర్ మాదూరి ప్రసాద్ 23వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీష అంజిరెడ్డి 20 డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. వీరికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రజల ఆత్మగౌరాన్ని కాపాడే విధంగా పనిచేస్తానని అని తెలిపారు. ఇప్పుడు ఖమ్మం ప్రశాంతంగా ఉందని అరాచకాలు భూ కబ్జాలు లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని అన్నారు. ఖమ్మం నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఎవరి బెదిరింపులు లొంగకుండా నియోజకవర్గం ప్రజలు తన గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ అధ్యక్షులు మహ్మద్ జావిద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి కార్పొరేటర్లు కమర్తకు మురళి మలీదు వెంకటేశ్వర్లు చావ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై నిర్బంధం ఆపాలి..

- సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 22 /అక్షరం న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దులో రైతులపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధాలను ఆపాలని జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ డిమాండ్ చేశారు. రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని ప్రయోగించి ఢిల్లీలో రైతులపై కాల్పులు జరిపి పంజాబ్ రైతు మరణానికి కారణమైన మోడీ ప్రభుత్వం నిరంకుశ విధానాన్ని ఎండగడతామని తెలిపారు. ప్రధాని మోదీ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారని కార్మిక రైతు వ్యతిరేకుడిగా వ్యవహరిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని అన్నారు. ప్రధాని మోడీ రైతుకు శత్రువుగా మారి అరాచక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కనీసం మద్దతు ధర ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు.

# ఆకట్టుకున్న డిజిటల్ మేళ..

- విద్యార్థుల టాలెంట్ అమోఘం
- ఐటీడీఏ ఏపీవో జనరల్ శ్రీ డేవిడ్ రాజ్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 22/ అక్షరం న్యూస్ :** భద్రాచలం గిరిజన గురుకులంలో గురువారం ప్రథమ్ ఇన్ఫోటెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మేళ పలువురిని ఆకట్టుకుంది. ఈ డిజిటల్ మేళాను భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్ శ్రీ డేవిడ్ రాజ్ లాంఛనంగా ప్రారంభించారు. భద్రాచలం, బూర్గంపాడు మండలాలకు చెందిన 20 పాఠశాలల నుంచి దాదాపు 100 మంది బాలబాలికలు ఈ డిజిటల్ మేళాలో పాల్గొని విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు గావించారు. శాప్,ఐటీసీ సౌజన్యంతో ప్రథం ఇన్ఫోటెక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 ఇన్స్టిట్యూషన్స్ లో ఐదు నుంచి పదవ తరగతి వరకు బాలబాలికలకు కంప్యూటర్ బేసిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం జరుగుతోంది. ఇందులో భాగంగా బ్లాక్ స్థాయిలో డిజిటల్ మేళాను నిర్వహించగా వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు ఈ డిజిటల్ మేళాలో పాల్గొని తమ తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ డిజిటల్ మేళాలో పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటోలు అందజేశారు.

**విద్యార్థుల టాలెంట్ అమోఘం : డేవిడ్ రాజ్ .. ఏపీవో జనరల్**

విద్యార్థుల్లో టాలెంట్ అమోఘంగా ఉందని భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్ శ్రీ డేవిడ్ రాజ్ గారు వ్యాఖ్యానించారు. భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంగణంలో నిర్వహించిన డిజిటల్ మేళా లాంఛనంగా ప్రారంభించిన ఆయన అనంతరం మాట్లాడారు. ఇటువంటి ప్రోగ్రామ్స్ ద్వారా బాలబాలికల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పైన పూర్తిస్థాయి అవగాహన చిన్న పిల్లల వయసు నుంచే ఉండాలని సూచించారు. బాల బాలికలకు కంప్యూటర్లో మెలకువలు నేర్పిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ డిజిటల్ మేళాలో ఎంపీపీ పాఠశాల బంజర్ (ప్రథమ స్థానం ), భద్రాచలం గిరిజన గురుకులం (ద్వితీయ స్థానం), మైనార్టీ గురుకులం (తృతీయ స్థానం) పొందారు. వీరికి ప్రశంసా పత్రాలతో పాటు, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకులం పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, భద్రాచలం జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, హెడ్మాస్టర్ నరేందర్, ప్రదం ఇన్ఫోటెక్ కోఆర్డినేటర్ లోక రాజు, టీం లీడర్ జి సాయి లక్ష్మి, రాజు, అశ్విని, మమత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతర సందర్భంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలి



- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ వి కంచర్ల రవి గౌడ్

**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 22 (అక్షరం న్యూస్):** ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన పండగ తెలంగాణలో కుంభమేళా లాగా ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారక్క మేడారం జాతర సందర్భంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారక్క మేడారం జాతర ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నుంచి 24 వ తేదీ వరకు జరగనున్న సందర్భంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అతి పెద్ద తెలంగాణ కుంభమేళా కి విద్యార్థులకు సెలవులు ఇవ్వక పోవడం తో విద్యార్థులు వారి కుటుంబాలతో జాతరకు వెళ్ళలేక పోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు సెలవు రోజులుగా ప్రకటించాలని అన్నారు. ఈ పండుగ భారతీయ సంస్కృతి విలువలు మరియు సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది అని సమ్మక్క సారక్కల జీవితాలు స్ఫూర్తిదాయకం అన్యాయాలకు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వారు సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి గిరిజనుల పట్ల గిరిజనుల జాతర పట్ల ఎంత ప్రేమ వున్నదో చెప్పకనే చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్య సంస్థలకు సెలవులు ప్రకటించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, కొలనూరి కరుణాకర్, నాయకులు రుద్రవేని, ధనుష్ , నరేష్,జగన్,నవీన్ మరియు విద్యార్థులు మనిసాయి, కార్తీక్,ప్రశాంత్,పవన్, శివతేజ,అభిషేక్,అభినయ్, శన్వాజ్,అభిరామ్,అఖిల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ పెడదాలలో దహనం చేసి బూడిదగా మార్చే ప్లాస్టిక్ కోర్ ఇన్సిరేటర్ ట్రయల్ రన్ పరిశీలన

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 22/అక్షరం న్యూస్:** ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేసి బూడిద గా మార్చే ప్లాస్మిక్ కోర్ ఇన్సినరేటర్ యంత్రానికి గౌతమి నగర్ డ్రై రీసోర్స్ సెంటర్ లో గురువారం ట్రయల్ రన్ నిర్వహించారు. యంత్రం సంతృప్తికరంగా పని చేస్తుండడంతో త్వరలో పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకువస్తామని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు. తక్కువ విద్యుత్ వినియోగించుకొని ఈ యంత్రం రోజుకు 750 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను బూడిద చేస్తుందని తెలిపారు. చెత్త రీ సైక్లింగ్ చేయడంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ యంత్రం ద్వారా వెలువడిన బూడిద తో ఇటుకలు తయారు చేసుకొని ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సంధర్భంగా డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు ,ఎ ఇ షా భాజ్,సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్,ఎ ఇ ఎలెక్ట్రికల్ రాంజీ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన మహిళలకు నార్మల్ డెలివరీ అయ్యేలా సంబంధిత డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 22 /అక్షరం న్యూస్ :** ఏరియా ఆసుపత్రిలో ఎక్కువ శాతం నిరుపేదలైన ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, అందులో ముఖ్యంగా అమాయకులైన ఆదివాసి గిరిజన మహిళలకు సిజేరియన్ ఆపరేషన్ లతో డెలివరీ కాకుండా నార్మల్ డెలివరీ అయ్యేలా సంబంధిత డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం నాడు తన ఛాంబర్ లో భద్రాచలం పట్టణ స్త్రీల వైద్య నిపుణులు మరియు రేడియాలజిస్ట్ వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా సి- సెక్షన్ ఆపరేషన్ జరిగే ఆసుపత్రుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ దగ్గర ఎందుకు ఎక్కువ శాతం సి- సెక్షన్ ఆపరేషన్ లు జరుగుతున్నాయని డాక్టర్లను ప్రశ్నించారు. సి-సెక్షన్ ఆపరేషన్లు తగ్గించి, నార్మల్ కాన్పులు అయ్యే విధంగా చూడాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వచ్చినప్పుడు లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని, ప్రతి స్టిల్ బర్త్ కేసులను రిజిస్టర్ చేయాలని, ప్రతి కాన్పులను ఆన్లైన్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు ఏమైనా సమస్య ఉండి అబార్షన్ చేయవలసిన పరిస్థితి వస్తే తమ అనుమతి తీసుకోవాలని, అదేవిధంగా స్త్రీలను వైద్య నిపుణులు మరియు రేడియాలజిస్టులు తప్పకుండా ఏరియా ఆసుపత్రి భద్రాచలం నందు రోస్టర్ ప్రకారం డ్యూటీలు వేసుకొని, రోజుకు ఒకరు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఉచితంగా సేవలు అందించాలని ఆయన అన్నారు.

అలాగే ఏరియా ఆసుపత్రిలో ఎక్స్ట్రా డాక్టర్ల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని ,ప్రతి సబ్ సెంటర్, పీహెచ్సీలలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ శిరీష, డాక్టర్లు రామకృష్ణ, చైతన్య మరియు పట్టణ ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ దునియా నూతన ఔట్లెట్ ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఫిబ్రవరి 22 (అక్షరం న్యూస్):** యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థాయి నుండి,ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని చాయ్ దునియా ఫౌండర్ దర్శన్ అన్నారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట లో నూతన చాయ్ దునియా 500 వ ఔట్లెట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతు పుట్టిన మండలంలోనే 500 వ ఔట్లేట్ ను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. యువత కూడా ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా సొంత వ్యాపారులపై దృష్టి పెట్టాలన్నారు. మండలానికి వచ్చిన ఆయనతో పలువురు సెల్ఫీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 22 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం, తుర్కల మద్దికుంట గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారళమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం సందర్భంగా వనదేవతల గద్దెల వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎత్తు బంగారం ఇచ్చారు. ఆ సమ్మక్క సరళమ్మ అమ్మవార్లను దర్శించుకొని ఆ వన దేవతలకు మొక్కులు చెల్లించికోని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ అమ్మవార్లను పెద్దపల్లి శాసనసభ్యులు గౌరవ శ్రీ. చింతకుంట విజయరమణా రావు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నుగిల్ల మల్లన్న, సయ్యద్ మాస్రత్, అంతటి అన్నయ్య గౌడ్, మైనుపాల ప్రకాశ్ రావు, బొడ్డుపల్లి శ్రీనివాస్, అంజన్ రావు, ముత్యాల నరేష్, జగదీష్, ముత్యాల నరేష్, తిరుపతి, అనిల్, స్వామీ, వీరన్న, రాజేశం, అశోక్ పవన్ మల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- ప్రభుత్వ వైద్యులకు సిబ్బందికి ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి**



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 22 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల జనరల్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. ఆసుపత్రికి సాధారణ పేషెంట్లు, గర్భిణులు రోజూ ఎందరు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కొత్తగా స్టాఫ్ నర్సులు వచ్చినందున వారిని మెటర్నిటీ వార్డులో ఎక్కువ మంది సేవలు అందించేలా చూడాలని ఆదేశించారు. ఔట్ పేషెంట్ రిసెప్షన్ కౌంటర్ ను కార్పోరేట్ స్థాయిలో కనిపించేలా తీర్చదిద్దాలన్నారు. అనంతరం రోగులకు అందించే మందులు నిల్వ చేసే గదులు పరిశీలించారు. మందుల వివరాలు కంప్యూటర్లో చూశారు. మందులు అందించే కౌంటర్ ను పరిశీలించిన కలెక్టర్, ప్రస్తుతం ఉన్న కౌంటర్ పక్కన మరొక కౌంటర్ ను ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఫార్మసీ గదిలో మరిన్ని సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. అక్కడి నుంచి గర్భిణులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించి, రోజూకు ఎందరికి సేవలు అందిస్తున్నారని ఎన్ని నెలలకు పరీక్షలు చేస్తారని ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీలు వెయిటింగ్ చేసేందుకు నూతనంగా 40 సీటింగ్ సామర్థ్యంతో నిర్మించిన హాల్ ను కలెక్టర్ పరిశీలించారు. టిఫ్ఫా స్కానింగ్ లు ఎక్కువ చేయాలని, అవసరమైతే కొత్తగా రేడియాలజిస్ట్ ను నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాలింతల వార్డ్ పరిశీలించి, అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం టాయిలెట్లు శుభ్రంగా ఉన్నాయా లేదా పరిశీలించారు. దవాఖానా ఆవరణలో రక్త నిర్ధారణ పరీక్షల రిపోర్టులు జారీ చేసేందుకు నూతనంగా నిర్మించిన గదిని పరిశీలించారు. తదనంతరం చిన్న పిల్లల వార్డ్ లు సందర్శించి, వారికి అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎన్సీయూ వార్డ్ ను సందర్శించారు. మొత్తం ఎందరు డాక్టర్ లు ఉన్నారు ఎంత మంది పిల్లలకు వైద్యం అందుతుందో అడిగి తెలుసుకున్నారు. దవాఖానకు వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా.సంతోష్, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మురళీధర్ రావు, మున్సిపల్ ఈఈ ప్రసాద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

**- నలుగురు కార్పొరేటర్లు మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిక..**



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 22 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగర కార్పోరేషన్ లో 5 గురు కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ కి రాజీనామా చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షం లో కాంగ్రెస్ చేరిన కార్పొరేటర్లు,50 వ డివిజన్ రాపర్తి శరత్, 44 వ డివిజన్ పాలేపు విజయ- వెంకటరమణ ,39 డివిజన్ కార్పొరేటర్ మాదురి ప్రసాద్,23 వ డివిజన్ కార్పొరేటర్ నిరిష -అంజి రెడ్డీ,20 వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వేంకటేశ్వర్లు వారికి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ లోకీ సాదరంగా ఆహ్వానించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డి సిసి ప్రెసిడెంట్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జావేద్, సైది రెడ్డీ, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్









**- వనదేవతల పూజా కార్యక్రమాల్లో మొక్కులు చెల్లించుకుని భక్తులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు ప్రసాదించండి అని కోరుకున్న- రామగుండం ఎమ్మెల్యే.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 22/అక్షరం న్యూస్:** గోదావరిఖని గోదావరి బ్రిడ్జి సమీపాన అత్యంత వైభవంగా మేడారం జాతరకు తీసిపోని విధంగా అశేష భక్తజన సంద్రంతో జనగామ గ్రామం నుండి కుంకుమ భరణి రూపంలో కోయ పూజారుల ప్రత్యేక పూజలతో గురువారం సాయంత్రం పోలీస్ పందోబస్తు నడుమ సమ్మక్క సారలమ్మలు గద్దెలను చేరారు.

సమ్మక్క సారలమ్మ జనగామ లో గల సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ దంపతులు సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొని వనదేవత అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వనదేవతలను మొక్కుకుని దర్శనార్థం వచ్చే భక్తులకు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలు ప్రసాదించండి వారి పిల్ల పాపల్ని చల్లంగా చూడు తల్లి అని వనదేవతలకు మొక్కులు చెల్లించారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా లాగా జరిగే వనదేవతల జాతర నిజంగా చాలా ఆధ్యాత్మికమైన జాతర అని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం అంటే ప్రకృతి మాత ఆశీర్వచనాలు తీసుకోవడం లాంటిదని సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు,కమిటీ వారిని ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తున్నానని భక్తులకు ఏవైనా ఆటంకాలు ఎదురైతే నా దృష్టికి తీసుకురండని అని, ఈ స%శీ%ధర్బంగా తెలియజేశారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ తో పాటు, పాలకుర్తి మండల అధ్యక్షులు,కార్పొరేటర్లు,జాతర కమిటీ చైర్మన్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ విభాగాల అధ్యక్షులు, పలువురు ముఖ్యనాయకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రావుస్ పాఠశాల యాజమాన్యానికి వంత పాడుతున్న జిల్లా విద్యాధికారి

**- జిల్లా విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి.**


**- అదనపు అదనపు కలేక్టర్ ని కోరిన మద్దెల దినేష్**



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ ఫిబ్రవరి 22/ అక్షరం న్యూస్:** రావూస్ పాఠశాల యాజమాన్యం సీబీఎస్ఈ సిలబస్ అనుమతులు లేకున్నా శ్రీ అక్షర స్కూల్ పేరుతో ఇంతకాలం అక్రమంగా పాఠశాల నిర్వహించారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. గురువారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అదనపు కలేక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ని వారి ఛాంబర్లో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పదవతరగతి బోర్డు పరీక్షలకు కూడా అదే అక్షర పేరుతో విద్యార్థులను హాజరుపరుస్తున్నారని. ఈ విషయమై గతంలోనూ అనేకసార్లు జిల్లా, మండల విద్యాధికారికి ఫిర్యాధుచేయటం జరిగింది. సదరు జిల్లా విధ్యాధికారి రావూస్ యాజమాన్యం నుండి ముడుపులు తీసుకున్నట్లు అనేక ఆరోపణలున్నాయన్నారు. అందుకే రావూస్ పై చర్యలకు ఉపక్రమించటంలేదని మా ప్రధాన ఆరోపణ, అంతేకాకుండా ఈ తరహా అవకతవకలకు పాల్పడుతున్న జిల్లాలోని మరికొన్ని పాఠశాలల యాజమాన్యాలను డిఇఓ ఉద్దేశపూర్వకంగా ప్రోత్సహిస్తున్నారే అనుమానాలు వ్యక్తమౌతున్నాయని కనుక సదరు డిఇఓ పై తగు చర్యలు తీసుకుని జిల్లా విద్యాశాఖ లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్టవేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా పై విధంగా తప్పుడు సమాచారంతో అర్హతలు లేని ఆయా పాఠాశాలల్లో చేరి ఇబ్బందులకు గురవుతున్న వందలాది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిందిగా కోరుతున్నామని, కావున అవినీతి డిఇఓ పై చర్యలు తీసుకోవాలని మీకు అదనపు కలేక్టర్ (లోకల్ బాడీస్) అరుణ కి విజ్ఞప్తి చేసాం అన్నారు.

# ఘనంగా స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బెడన్ పావెల్ జన్మదిన వేడుకలు



**- బెడన్ పవెల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిఎం చింతల శ్రీనివాస్**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 22/అక్షరం న్యూస్:** స్థానిక ఆర్.సి.ఓ.ఏ క్లబ్ ఎదురుగానున్న బెడెన్ పావెల్ పార్క్ లో గురువారం 22.2.2024 రోజు నాటికి స్కాట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు శ్రీ బెడెన్ పావెల్ 167 జన్మదినం,వరల్డ్ థింకింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఆర్టీ-1 జియం చింతల శ్రీనివాస్ హాజరై బెడెన్ పౌల్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్టీ-1 జియం చింతల శ్రీనివాస్ మాట్లడుతూ ప్రపంచ చరిత్రలో బెడెన్ పౌల్ ఒక నూతన ఒరవడిని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్థ సేవలో ఎందరికో స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని,దేశ సేవాలో ఒక సైనిక వ్యవస్తవలే వీరి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా స్కాట్ అండ్ గైడ్ లకు శుభకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ పాఠశాల నుండి వచ్చిన 200 మంది స్కాట్ మరియు గైడ్స లతో శాంతి ప్రగతి యాత్ర చేసారు. అనంతరం స్కౌటింగ్ గురించి వివిధ మెలుకువలను రెస్క్యూ టీం ఫస్ట్ ఎయిడ్ చికిత్స గురించి,ప్రాణప్రాయ పరిస్థితిలో తీసుకోవల్సిన చర్యల గురించి వివరించారు స్కౌట్స్, గైడ్స్ కు వివిధ ఆటల పోటీలు శిక్షణ తరగతులు నిర్వహించారు. దఈ కార్యక్రమములో ఎజియం పర్సనల్ సి.హెచ్ లక్ష్మినారాయణ, సి.ఎం.ఒ.ఏ.ఐ ఉపధ్యక్ష్యులు పెరుమాండ్ల శ్రీనివాస్,ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరి రంగు శ్రీనివాస్,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,సీనియర్ పి.ఓ బంగారు సారంగపాణి,జ్యోతి, లక్ష్మి కుమారి,స్వర్ణలత,వీరారెడ్డి,దుర్గాప్రసాద్,స్కౌట్ మాస్టర్స్ రామచందర్ రావు, యం.గట్టుమల్లు, ఎ.దేవేందర్,కె.బుచ్చయ్య,కుమార్,సాంబయ్య సింగరేణి హైస్కూల్, శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్, సెయింట్ పాల్స్ హైస్కూల్ పాఠశాలల స్కౌట్,గౌడ్స విధ్యార్థులు తదితరులు పాల్గోన్నారు.